ప్రజాశక్తి
ఆదివారం 9 జులై 2023 8 పేజీలు
ఎన్‌టిఆర్ కృష్ణా

సంతాప సభలో మాట్లాడుతున్న వి.శ్రీనివాసరావు

రాజేష్ ప్రస్థానం పోరాటాలతోనే ప్రారంభం

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి - గుడివాడ : అనేక భూ పోరాటాలకు మురాల రాజేష్ నేతృత్వం వహించారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు గుర్తుచేశారు. కిడ్నీ వ్యాధితో శుక్రవారం అర్ధరాత్రి తుదిశ్వాస విడిచిన సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మురాల రాజేష్ భౌతికయాన్ని శనివారం శ్రీనివాసరావుతోపాటు పలువురు సిపిఎం, ప్రజా సంఘాల నేతలు, సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈసందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ రాజేష్ పార్టీలోకి ఒక మెరుపులా వచ్చి మెరిసి వెళ్లిపోయాడని అన్నారు. 2012లో పెత్తందారుల ఆక్రమణలో ఉన్న చెరువు భూముల సమస్యపై జరిగిన పోరాటంతో ఆయన ఉద్యమ ప్రస్థానం ప్రారంభమైందన్నారు. పేదలకు అండగా భూ పోరాటాలను నిర్వహించి పెత్తందారుల గుండెల్లో నిదురించారని అన్నారు. గుడివాడ రెవెన్యూ డివిజన్ పరిధిలోని మండవల్లి మండలం ఇలపర్రు, నందివాడ ఆయనంపూడి గ్రామాల్లో చేసిన పోరాటాలు వీటిలో ముఖ్యమైనవని అన్నారు.

అంతిమయాత్ర
పలువురు నేతల నివాళి

ఏలూరు జిల్లా మండవల్లి మండలం ఉనికిలి గ్రామంలో రాజేష్ అంతిమయాత్ర జరిగింది. ఈ అంతిమయాత్రలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, వి.వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు దడాల సుబ్బారావు, కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి అంద్ర

(మిగతా 6లో)

డెల్టా..ఉల్టా..

- అస్తవ్యస్తంగా కాల్వలు, డ్రైన్ల నిర్వహణ
- నీటి పారుదలలో సమస్యలు
- 4 వేల ఎకరాల్లో ప్రశ్నార్థకంగా వరి సాగు

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

కాల్వలకు నీరు వదిలి నెల రోజులైనా ఇంకా ఆపరేషన్ అండ్ మెయింటినెన్స్ పనులు అసంపూర్తిగానే ఉన్నాయి. మరికొన్ని పనులు అసలు ప్రారంభమే కాలేదు. ఈనేపథ్యంలో వర్షాభావ పరిస్థితులు నెలకొంటే ఇప్పటికే సాగు ప్రారంభించిన పంటలకు కాల్వల ద్వారా నీరందించడం కష్టమవుతుందని, అధిక వర్షాలు కురిస్తే ముంపు సమస్య ఏర్పడుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. అంతేగాక డ్రైనేజీ వ్యవస్థకు సరైన మరమ్మతులు నిర్వహించకపోవడంతో కోడూరు ప్రాంతంలోని నాలుగు వేల ఎకరాల్లో వరి సాగు ప్రశ్నార్థకంగా మారింది.

రైవస్, బందరు, కృష్ణాఈస్ట్రన్ డెల్టా కెనాల్ (కెఇబి), ఏలూరు కాల్వల ద్వారా కృష్ణాజిల్లాలోని 4.27 లక్షల ఎకరాల్లో సాగవుతున్న వరి పంటకు నీరందుతుంది. ఈపంటకు నీటి వినియోగం అధికం. అలాగే డ్రైనేజి వ్యవస్థ సరిగా లేకపోవడంతో అధిక వర్షాలకు ముంపు బెడద లేకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. దీనిలో భాగంగానే ప్రతి ఏటా ఆపరేషన్ అండ్ మెయింటినెన్స్‌లో భాగంగా కాల్వలు, లాకులు, మరమ్మతులు, తూడు, గుర్రపుడెక్క తొలగింపు వంటివి చేపడుతుంటారు. సాధారణంగా వేసవిలో ఈ పనులు పూర్తి కావాలి. ఈ ఏడాది నాలుగు కాల్వల పరిధిలో 159 పనులకు రూ.29.25 కోట్లతో టెండర్లు పిలిచారు. కాల్వలకు నీటి విడుదల తర్వాత జూన్ ఆఖరుకు 90 పనులకు సంబంధించి కాంట్రాక్టర్లు పనులను ప్రారంభించారు. మరో 60 పనులు అసలు ప్రారంభం కాలేదు. వీటి ప్రభావం పంటలసాగుపై పడుతోంది. గతేడాదికన్నా ముందుగానే ఈ ఖరీఫ్ సీజన్లో జూన్ మొదటివారంలోనే కృష్ణా డెల్టా కాల్వలకు ప్రకాశం బ్యారేజీ నుంచి ప్రభుత్వం నీరు విడుదల చేసింది. అయితే మరమ్మతుల పేరుతో కెఇబి కెనాల్‌కు జూన్ నెలాఖరు వరకు నీటిని విడుదల చేయలేదు. జూన్‌లో సాధారణ వర్షపాతం 93.9 మిల్లీమీటర్లు నమోదైంది. అయితే గత ఏడాది జూన్ నెలాఖరుతో పోలిస్తే ఈ ఏడాది సాగు విస్తీర్ణం తక్కువగా ఉంది. జూన్ 30వ తేదీ నాటికి గత ఏడాది 47 వేల ఎకరాల్లో వరి నారుమళ్లు, వెద పద్ధతిలో వరి సాగు మొదలెట్టారు. ఈఏడాది 27,500 ఎకరాల్లో మాత్రమే నారుమళ్లు, వెద పద్ధతిలో వరిసాగు వేల ఎకరాల్లోనే సాగైంది. జూలై మూడు, నాలుగు తేదీల్లో కురిసిన వర్షాలకు సాగు వేగం పుంజుకుంది. జూలై 5వ తేదీ నాటికి 60 వేల ఎకరాలకు చేరింది. దీనిలో అత్యధికంగా 50 వేల ఎకరాల్లో వెద పద్ధతిలో వరి సాగుచేస్తున్నారు. మిగిలిన 10 వేల ఎకరాల్లో వరి నారుమళ్లు పోశారు.

4 వేల ఎకరాల్లో ప్రశ్నార్ధకంగా వరిసాగు

దివి ఈస్టు సెక్షన్ 14 బి, 15, 16, 17, 18 కాల్వల ఆయకట్టు పరిధిలోని 4 వేల ఎకరాల్లో సాగు సమస్యగా మారింది. కోడూరు, రత్నకోడు, న్యూ ఇరాలీ, లింగన్న కోడ్ డ్రయిన్లపై అవుట్‌ఫాల్

(మిగతా 6లో)

దళారీ వ్యవస్థ నిర్మూలనతో రైతులకు మేలు

మంత్రి జోగి రమేష్

చెక్కు పంపిణీ చేస్తున్న మంత్రి జోగి రమేష్ తదితరులు



చెక్కు పంపిణీ చేస్తున్న కలెక్టర్ ఎస్.డిల్లీరావు తదితరులు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రైతును రాజును చేస్తే, ఆయన తనయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మరిన్ని సంక్షేమ పథకాలతో రైతును రారాజును చేశారని రాష్ట్ర గహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ అన్నారు. సిఎం జగన్ వ్యవసాయ రంగంలో దళారీ వ్యవస్థను నిర్మూలించి రైతులకు మేలు చేస్తున్నారని అన్నారు. డాక్టర్ వై.యస్.ఆర్ రైతు దినోత్సవం సందర్భంగా వరుసగా నాలుగో ఏడాది 2022 ఖరీఫ్– రైతన్నలకు డా. వై.యస్.ఆర్ ఉచిత పంటల బీమా పరిహారం పంపిణీ కృష్ణాజిల్లా స్థాయి కార్యక్రమం శనివారం పెడన వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ పి.రాజాబాబు, మచిలీపట్నం ఎంపి వల్లభనేని బాలశౌరి, తనయుడు జోగి రాజీవ్‌లతో కలిసి మంత్రి రమేష్ ఉచిత పంటల బీమా పరిహారం చెక్కును రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సిఎం జగన్ విత్తనం నుంచి విక్రయం వరకు రైతు భరోసా కేంద్రాల ద్వారా గ్రామంలోనే వారికి సౌకర్యాలు కల్పిస్తూ దళారి వ్యవస్థను నిర్మూలించి రైతులకు గొప్ప లాభాన్ని చేకూర్చారన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కత్తివెన్ను మండలం నీలిపూడి గ్రామానికి చెందిన 231 మంది వరి రైతులకు రూ 57.44 లక్షల బీమా పరిహారం మొత్తాన్ని వారి ఖాతాలకు జమ చేసినట్లు చెప్పారు. ఈ పథకం కింద 2019 ఖరీఫ్ నుండి 2021 ఖరీఫ్ వరకు కష్ణాజిల్లాలో 66,572 మంది రైతులకు రూ120.92 కోట్ల ఉచిత పంటల బీమా అందించినట్లు చెప్పారు. అనంతరం అతిథులు మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పెడన మున్సిపల్ చైర్ పర్సన్ కటకం నాగ కుమారి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి పద్మావతి, ఉపసంచాలకులు మనోహర్ రావు, జిల్లా వ్యవసాయ

(మిగతా 6లో)

గుడివాడలో 100 పడకల ఆస్పత్రికి మంత్రి రజని ప్రారంభోత్సవం

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నూతనంగా నిర్మించిన 100 పడకల ఆసుపత్రిని శనివారం రాష్ట్ర వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి విడదల రజిని ప్రారంభించారు. అనతరం ఏర్పాటుచేసిన సభలో అమె మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా ఈ ఆసుపత్రిని ప్రారంభించడం అభినందనీయమనన్నారు. రాజశేఖర్‌రెడ్డి పేదల కోసం ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, 108, 104 లాంటి పథకాలు ఎంతో ప్రజాదరణ పొందటమే కాకుండా దేశవ్యాప్తంగా ఆయుష్మాన్ భారత్ పేరుమీద వీటిని అమలు చేస్తున్నారని అన్నారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి నాని మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి ఒక డాక్టర్‌గా పేద ప్రజల కష్టాలను చూసి ఆరోగ్యశ్రీ, 108, 104 పథకాలను ప్రవేశపెట్టారని, ఇవే పథకాలను దేశమంతా అన్ని రాష్ట్రాలలో వినియోగిస్తున్నారన్నారు. ఈ కార్యాక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అపరాజితా సింగ్, అసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎంవి నారాయనరెడ్డి, అసుపత్రి సూపర్ డైంట్ ఇందిరాదేవి, వైసీపీ నాయకలు దుక్కిపాటి శశిభూషణ్, గోర్ల శ్రీను పాల్గొన్నారు.

కార్యక్రబమంలో మంత్రి విడుదల రజిని, ఎంఎల్ఎ కొడాలి

గంజాయి రవాణా చేస్తున్న 11 మంది అరెస్టు

ప్రజాశక్తి-తిరువూరు : తిరువూరులో గంజాయి రవాణా చేస్తున్న 11మంది యువకులు అరెస్ట్ చేసి, వారి నుండి నాలుగు కిలోల 100 గ్రాముల గంజా యి ప్యాకిట్లు, రెండు బైకులు స్వాధీనం చేసు కున్నట్లు అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ (ఎసిపి) రమేష్ తెలిపారు. తిరువూరు పోలీస్ స్టేష న్ లో శనివారం సీఐ భీమరాజు, ఎస్ఐలు సతీస్, పద్మారావు, ఎ ఎస్ఐ వెంకటేశ్వరరావులతో కలిసి నిర్వహించిన విలేకర్ల సమావే శంలో ఎసిపి మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలకు బానిస కాకుండా చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. గంజాయికి బానిసైతే నేరాల కు పాల్ప డటం, తల్లిదండ్రులపై దాడులు చేయటంతో పాటు అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడ్తరాని తెలిపారు. మైలవరం డివిజన్ పరిధిలో గంజా యి విక్రయాలను పూర్తిగా కట్టడి చేస్తామని ఎసిపి తెలిపారు.

చిన్నారిపై శానిటరీ మేస్త్రి అత్యాచారయత్నం

- కేసు నమోదు చేయకుండా రాజీ ప్రయత్నాలు

ప్రజాశక్తి-విజయవాడ : కృష్ణలంక 20 డివిజన్‌లో పని చేస్తున్న పారిశుధ్య కార్మికురాలి కుమార్తె, 10 సంవత్సరాలలోపు చిన్నారిపై ఆదే డివిజన్‌లో పనిచేస్తున్న శానిటరీ మేస్త్రి అత్యాచారయత్నాయనికి పాల్పడబోయిన ఘటన శుక్రవారం మద్యాహ్నం చోటు చేసుకుంది. ఈ సంఘటన డివిజన్‌లోని కార్మికుల్లో తీవ్ర కలకలం రేగింది. చిన్నారిని మేస్త్రీ అత్యాచార యత్నానికి పాల్పడబోయే సమయానికి ఆ చిన్నారి బిగ్గరగా ఏడవటంతో, విషయం బయటపడుతుందనే భయాందోళనతో చివరకు అతనే రాణిగారితోటలోని చిన్నారి ఇంటి వద్ద వదిలేశాడు. తన ఇంటికెళ్లిన పారిశుధ్య కార్మికురాలికి, ఏడుస్తూ తన కుమార్తె చిన్నారి ఈ విషయాన్ని చెప్పడంతో ఒక్క సారిగా భయాందోళనకు గురైన ఆ తల్లి, డివిజన్‌కు విచ్చేసి, తన కుమార్తెపై మేస్త్రి అఘాయత్న యత్నాన్ని తోటి కార్మికులకు చెప్పుకొని కన్నీరు మున్నీరయింది. దీంతో ఆగ్రహావేశంతో శానిటరీ మేస్త్రిని కార్మికులు దేహాశుద్ధి చేసినట్లు తెలిసింది. అంతటితో ఆగకుండా కృష్ణలంక పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీనిపై పోలీసులు కూడా మీనమేషాలు లెక్కిస్తూ.. నిందితుడిపై కేసు నమోదు చేయకుండా అలాగే ఉంచినట్లు తెలిసింది. తెలిసిన వివరాల ప్రకారం...రాణిగారితోటలో నివాస ముంటున్న పారిశుధ్య కార్మికులురాలు 20వ డివిజన్‌లో మధ్యాహ్నం సమయంలో పనికొచ్చింది. ఇంటి వద్ద తల్లిదండ్రులు ఎవరూ లేని సమయాన్ని గమనించిన 20వ డివిజన్ శానిటరీ మేస్త్రీ ఆ పారిశుధ్య కార్మికురాలి ఇంటికెళ్లి ఇంట్లో ఉన్న 10 సంవత్సరల చిన్నారిని బయటకు తీసుకొచ్చి చాక్లెట్ కొనిచ్చి, కృష్ణలంకలోని శానిటరీ ఇనిస్పెక్టర్ మస్టర్ పాయింట్ ఆఫీసులోకి తీసుకొచ్చి, అఘాయిత్యం చేయబోయాడు. దీంతో ఒక్కసారిగా తాను ఏడవడంతో కంగారుపడిన ఆ మేస్త్రి, ఆచిన్నారి ఇంట్లో వదిలేసి వచ్చాడు. ఆ తరువాత పని ముగించుకొని ఇంటికెళ్లిన తల్లికి తనకు జరిగిన విషయాన్ని ఆ చిన్నారి ఏడుస్తూ చెప్పింది. దీంతో ఆ కార్మికురాలు తన కుమార్తెకు జరిగిన అన్యాయంపై స్థానికులకు చెప్పి బోరున విలపించింది. పోలీస స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసింది. మేస్త్రిపై కేసు నమోదు చేయాలని కార్మికులు స్టేషన్ వద్ద పట్టుబట్టినట్లు తెలిసింది.

రంగంలోకి శానిటరీ ఇనిస్పెక్టర్: ఈ విషయంపై డివిజన్‌లోని శానిటరీ ఇనిస్పెక్టర్ రంగంలోకి దిగి తమ మేస్త్రిపై కేసు లేకుండా ఉండేటట్లు, బాధితులకు రూ. ఐదు లక్షలు ఇచ్చేటట్లుగా రాజీ చేసినట్లు తెలిసింది. తొలి విడతగా (శుక్రవారం) రూ. రెండు లక్షలు, మరో మూడు లక్షలకు చెక్కు రాసి, దానిని బుధవారం డ్రా చేసుకునే విధంగా చర్చలు జరిపినట్లు తెలిసింది. అయితే తనకున్న పలుకుబడితో శానిటరి ఇనిస్పెక్టర్ స్టేషన్‌లోని ఒక కానిస్టేబుల్‌ను శనివారం ఆ కార్మికురాలి ఇంటి వద్దకు వెళ్లి , తన కుమార్తెను మేస్త్రి ఏమి చేయలేదని, డివిజన్‌లో తనపై మోపుతున్న పని వత్తిడికి పోలీస్టేషన్‌లో అలా చెప్పాల్సి వచ్చినట్లు, స్టేషన్‌లో ఇచ్చిన అర్జీని తిరిగి తీసుకొని, పోలీసు అధికారులతో నేరుగా మాట్లాడాలని, డబ్బులిచ్చేది లేదని ఆ కార్మికురాలిపై వత్తిడి తెచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. పోలీసు కానిస్టేబుల్ కూడా ఆ కార్మికురాలిపై రెచ్చిపోయి మాట్లాడినట్లు తెలిసింది. దీనిపై ఆమె ఏమి చేయాలో తెలియక తోటి కార్మికులకు చెప్పుకొని లబోదిబోమన్నట్లు తెలిసింది.

నిందితుడు మేస్త్రిపై కేసు నమోదు చేసి శిక్షించాలి: డేవిడ్, టి ప్రవీణ్

కార్మికురాలి కుమార్తె, చిన్నారిపై ఆఘాయిత్యానికి పాల్పడబోయిన 20వ డివిజన్ మేస్త్రిపై కేసు నమోదు చేసి కఠినంగాశిక్షించాలని మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి ఎం డేవిడ్, ఉపాధ్యక్షులు టి ప్రవీణ్ డిమాండ్ చేశారు. మధ్యవర్తిగా వ్యవహరించిన శానిటరీ ఇనిస్పెక్టర్ వ్యవహార శైలిని కూడా పరిశీలించాలని కోరారు. ఇటువంటి ఘటనలు మరొక సారి చోటు చేసుకోకుండా ప్రజారోగ్య విభాగం అధికారులు, పోలీసులు చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు.

ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు

ప్రజాశక్తి-విజయవాడ : ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి ఉత్సవాలు శనివారం విజయవాడ నగరంలో ఘనంగా జరిగాయి. ప్రతి డివిజన్ పరిధిలో అధికార వైసిపి ప్రజాప్రతినిధులు, మేయర్, కార్పొరేటర్లు, నాయకులు ఎక్కడికక్కడ వైఎస్ఆర్ జయంతి వేడుకలను పెద్ద ఎత్తున నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. కేక్ కట్ చేసి, అన్నదానం, చిన్న పిల్లలకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక 15వ డివిజన్ వైసిపి కార్యాలయంలో నగర డిప్యూటీ మేయర్ బెల్లందుర్గా, మాజీ డిప్యూటీ మేయర్ ఆళ్ల చెల్లారావు, పార్టీ నాయకులు వైఎస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్‌కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. నాయకులు వెంకరెడ్డి, కె మోహన్‌రావు, విబి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కృష్ణలంక 22వ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ తాటిపర్తి కొండారెడ్డి,పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్, ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున డివిజన్‌లోని మలేరియా హాస్పిటల్ సెంటర్‌లో డాక్టర్ వైఎస్ఆర్ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. స్థానిక నాయకులు జోగరాజు, కొరివి చైతన్య, ఇతర నాయకులు పాల్గొన్నారు. 20వ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్, కాపు కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ అడపా శేషగిరి ఆధ్వర్యంలో డాక్టర్ వైఎస్ఆర్ జయంతి వేడుకలు జరిగాయి. అలాగే 21వ డివిజన్‌లో వైఎస్ఆర్ జయంతి వేడుకలు జరిగాయి. ఆంధ్రప్రభ కాలనీలోని జనహిత సదనంలో డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు జరిగాయి. ముందుగా వైఎస్ఆర్ చిత్రపటానికి ఎమ్మెల్యే మల్లాది విష్ణు పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించి, రాష్ట్రానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో డిపూటీ మేయర్ అవుతు శ్రీశైలజ, పలువురు కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు. 25వ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ బంకా శకుంతలా దేవి నేతృత్వంలో వైఎస్ఆర్ జయంతి వేడుకలు ఘనంగాజరిగాయి. 24, 27,29, 30, 31,33, 34, 35, 36, డివిజన్లలో పెద్ద ఎత్తున వైఎస్ఆర్ జయంతి వేడుకలు జరిగాయి. 34వ డివిజన్ స్థానిక కార్పొరేటర్, రాష్ట్ర ఎపిఐడిసి చైర్మన్ బండిశివశక్తి పుణ్యశీల ముందుగా వైఎస్ఆర్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అలాగే బెజవాడ బార్ అసోసియేషన్ హాలులో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో వైఎస్ చిత్రపటానికి అసోసియేషన్ అధ్యక్షులు కెబి సుందర్, జనరల్ సెక్రటరీ జె శ్రీధర్, నాయకులు పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ప్రజాశక్తి-కంచికచర్ల : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 74 వ జయంతి వేడుకలు శనివారం పట్టణ వైసిపి అధ్యక్షుడు , ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక నెహ్రూ సెంటర్లో పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన వైయస్ రాజశేఖరరెడ్డి జన్మదినం కేక్ ను ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు తో కట్ చేశారు.వైయస్ విగ్రహానికి ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావు, ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్, లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రమాణస్వీకారం చేసిన క్షణంలో మొదటి సంతకం ఉచిత విద్యుత్ పథకానికి సంబంధించిన ఫైలుపై సంతకం చేసిన ఘనత వైయస్ రాజశేఖరరెడ్డి కే దక్కుతుందని అన్నారు. సర్పంచ్ వేల్పుల సునీత, ఎంపిపి షేక్ బషీర్, జెడ్ పి టి సి వేల్పుల ప్రశాంతి,, వైస్ ఎంపిపి బండి మల్లికార్జునరావు వెలగలేటి మధవి, ఎంపిటిసి సొసైటీ ఛైర్పర్సన్ కాలవ పెద్ద బాబు, మార్కెటింగ్ యార్డ్ వైస్ చైర్మన్ మాడుగుల శంకర్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బలగాని తిరుపతిరావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు పాలంకి విజయ భాస్కర్ రెడ్డి, వైస్సార్సీపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలు మండల కేంద్రంలో శనివారం జరిగిన వేడుకల్లో గ్రామపంచాయతీ సర్పంచ్ పద్మ కుమారి వైయస్సార్ కు ఘన నివాళులర్పించారు. పెనుగంచిప్రోలు మండల సమాఖ్య అధ్యక్షురాలు కాకాని పద్మ, గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ బాడిస పాపారావు, పంచాయతీ వార్డు సభ్యులు గుజ్జర్లపూడి రాంబాయి, చేని సునీత, వేల్పుల మాధవి జిల్లా పరిషత్ పాఠశాల చైర్మన్ బత్తుల వెంకట నర్సు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వత్సవాయి : మండలాల్లోనే కన్నె వేడు, వత్సవాయి, లింగాల, చిట్యాల, మక్కపేట,, భీమవరం, శంకవరం, తదితర గ్రామాల్లో వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలువురు నాయకులు గ్రామాల్లో ఆయన విగ్రహానికి పూ లమాలవేసి ఇవాళ అర్పించారు. మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ గాదెల రామారావు, అధ్యక్షులు రాంగిశెట్టి ముత్తయ్య, వైస్ ఎంపీపీ కాటేపల్లి రామలక్ష్మి, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కాటేపల్లి రవికుమార్, మారెళ్ళ సూరారెడ్డి, గ్రామ సర్పంచులు పొన్నపోల సురేష్, గుడేటి సారమ్మ పాల్గొన్నారు.

ప్రజాశక్తి- విజయవాడ రూరల్ : రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పథకాలకు మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి శ్రీకారం చుట్టారని నున్న పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘం అధ్యక్షుడు బొంతు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. విజయవాడ రూరల్ మండలం నున్నలో వైసీపీ ఆధ్వర్యంలో డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు శనివారం జరిగాయి. ఈ సందర్భంగా పాలకేంద్రం అధ్యక్షుడు బొంతు శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ సభ్యుడు పెయ్యల రాజా ఇతర నాయకులు వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్టింగ్ నిర్వహించారు. పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యుడు డాక్టర్ దుట్టా రామచంద్రరావు, కేడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ యార్లగడ్డ వెంకటరావు ఆధ్వర్యంలో గన్నవరం నియోజకవర్గంలో పార్టీని మరింత అభివద్ధి చేసేందుకు కషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మాజీ కన్వీనర్ భూముల బాలశేఖం రెడ్డి, నాయకులు అవుతు నాగిరెడ్డి, యర్కారెడ్డి కోటిరెడ్డి, బొంతు శ్రీనివాస్‌రెడ్డి, భూక్యా శ్రీనివాస్ నాయక్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తిరువూరు : మాజీ ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి 74వ జయంతి వేడుకలు తిరువూరు పట్టణ, రూ రల్ లో వైసిపి నాయకులు, కార్యర్తలు ఘనం గా నిర్వహంచారు. స్థానిక వైసిపి కార్యాల యంలో రాజశేఖరరెడ్డి విగ్రహానికి ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి నాయకుల, కార్యకర్త లతో కలిసి పూలమాలవేసి నివాళుల ర్పిం చారు. ఈకార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ శీలం నాగనర్సిరెడ్డి, నగర పంచాయతీ ఛైర్ పర్సన్ గత్తం కాస్తూరిభాయి, ఎంపిపి గద్దల భారతి, కౌన్సిలర్లు, సర్పంచ్ లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను, ఆయన తనయులు, నియోజకవర్గ యువనాయకులు సామినేని వెంకటకష్ణ ప్రసాద్ బాబులు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా కృష్ణ, గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల రైతు విభాగం రీజినల్ కోఆర్డినేటర్ కడవకొల్లు నరసింహారావుతో కలిసి రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని విలియంపేట, బలుసుపాడు రోడ్డు, క్రిస్టియన్ పేట, బస్టాండ్ సెంటర్, కోదాడ రోడ్డు, విజయవాడరోడ్డులో ఉన్న వైఎస్ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

ప్రజాశక్తి-మైలవరం : మైలవరం పట్టణంలోని శాసనసభ్యుని కార్యాలయంలో దివంగత నేత వైఎస్సార్ చిత్రపటానికి స్థానిక ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గ్రామంలోని ప్రధాన కూడళ్లలో మూడు విగ్రహాల వద్ద, ఎల్.హెచ్ రెడ్డి కాంప్లెక్స్ వద్ద వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి, నివాళులర్పించి, కేకులు కట్ చేశారు. ఎల్.హెచ్ రెడ్డి కాంప్లెక్స్ వద్ద అన్నదానం నిర్వహించారు.

పజాశక్తి-చందర్లపాడు : మండలంలోని పొక్కునూరు, కొడవటికల్లు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ముందుగా వైఎస్సార్ విగ్రహాలకు ఎంఎల్‌సి మొండితోక అరుణ్‌కుమార్ నివాళులర్పించి, కేక్ కట్ చేశారు. జడ్పిటిసి ముక్కుపాటి నరసింహారావు, కొమ్మినేని మహేంద్ర, కటుకూరి వెంకటరత్నం, మండల కన్వీనర్ కందుల నాగేశ్వరరావు, సర్పంచ్ చావాల రవిబాబు, గూడెటి శ్రీనివాసరావు, సత్యనారాయణ ప్రసాద్ పాల్గొన్నారు.

విజయవాడ 15వ డివిజన్‌లో...

విజయవాడ 2వ డివిజన్‌లో...

బెజవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో...

కంచికచర్లలో...


జగ్గయ్యపేటలో...

పెనుగంచిప్రోలులో...

రెడ్డిగూడెంలో...

తిరువూరులో...

అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కనీస వేతనం ఇవ్వాలి

కాంట్రాక్టు ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరించాలి : నాయకులు

ప్రజాశక్తి - గన్నవరం

రాష్ట్రంలోని అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేయాలనీ, కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించి రెగ్యులరైజ్ చేయాలని ఎపి కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖలు, సంస్థలు, యూనివర్సిటీల్లోని కాంట్రాక్టు ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేస్తామని 2019 ఎన్నికల మేనిఫెస్టోలో వైసిపి వాగ్దానం చేసిందని, ఇచ్చిన హామీ ప్రకారం అందరినీ రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులందరికీ సమాన పనికి సమాన వేతనం అమలు చేస్తానన్న హామీని కూడా వెంటనే అమలు చేయాలని, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు కూడా రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్నారని, వారి సర్వీసునూ పరిగణించి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.

నూతన కార్యవర్గ ప్రతినిధులతో నాయకులు

అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం

ఆంధ్రప్రదేశ్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం విస్తృతస్థాయి సమావేశం గన్నవరంలోని శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ వెటర్నరీ కళాశాల ఆడిటోరియంలో శనివారం జరిగింది. సమావేశానికి ఎం.శేషుబాబు అధ్యక్షత వహించారు. జెఎసి ఛైర్మన్ ఎ.వి.నాగేశ్వరరావు, కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి ఇ.విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో వివిధ జిల్లాల నుండి ఆప్కాస్ ఉద్యోగులు పాల్గొన్నారు. విస్తత సమావేశం ఈ క్రింది తీర్మానాలను ఏకీగ్రీవంగా ఆమోదించింది. అవుట్ సోర్సింగ్ ఉద్యోగులందరికీ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఎంటిఎస్ అమలు చేయాలనీ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయాలనీ, అందరినీ కాంట్రాక్టు పద్ధతిలోకి మార్చాలనీ, మూడేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న వారిని వెంటనే రెగ్యులర్ చేసేలా ఉత్తర్వులు ఇవ్వాలనీ, ఈ లోగా సమాన పనికి సమాన వేతనం చెల్లించాలనీ, సమాన సౌకర్యాలు, లీవ్‌లు అమలు చేయాలని కోరారు. అనంతరం నూతన రాష్ట్ర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకుంది. అధ్యక్షులుగా జి.చిన్నబాబు (తిరుపతి), ప్రధాన కార్యదర్శిగా ఎస్.నూర్‌మహమ్మద్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా జి.పవన్‌కుమార్, కోశాధికారిగా ఆర్.రజిని (హెచ్‌ఓడి), ఉపాధ్యక్షులుగా పి.వెంకటసుబ్బయ్య (కడప), వి.సంజీవ్ (గుంటూరు), ఎన్.ఆదినారాయణ (ప్రకాశం), రవి (కర్నూలు), లక్ష్మణరావు (బాపట్ల), కుమార్ (తిరుపతి), శ్రీనివాసరావు (ఎన్‌టిఆర్), సత్యనారాయణ (ఎ.పి సచివాలయం), శ్రీధర్ (తూర్పుగోదావరి), కార్యదర్శులుగా ఎన్.భాగ్యలక్ష్మి (గుంటూరు,హెచ్‌ఓడి), బిహెచ్‌విఎస్‌ఎన్ రాజు (హెచ్‌ఓడి), ఎం.శేషుబాబు (కృష్ణా), టి.రామకృష్ణ (అనకాపల్లి), ఎం.రవిప్రకాష్ (కడప), రమేష్‌బాబు (గుంటూరు), బి.మునిరాజా (తిరుపతి), కమిటీ సభ్యులుగా మరో 35 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

భ్రూణ హత్యలకు పాల్పడితే కఠిన చర్యలు

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి గీతాబాయి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

జిల్లాలో అమలు చేస్తున్న కార్యక్రమాల్లో ముఖ్యమైన పి సి పి. న్. డి. టీ చట్టానికి సంబంధించి ప్రజల్లో అవగాహన కల్పించాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి.గీతా బాయి ఆదేశించారు. జాతీయ ఎనీమియా ముక్తి భారత్ కార్యక్రమంలో భాగంగా రక్తహీనత నివారణ కోసం క్షేత్రస్థాయిలోని హెల్త్ వెల్నెస్ సెంటర్లో పనిచేస్తున్న మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్‌కు ప్రభుత్వం వారు రక్తహీనత స్థాయిని గుర్తించటానికి అవసరమైన శాస్త్రీయ పరికరాలతో పాటు శిక్షణా ముగింపు కార్యక్రమానికి ఆమె అధ్యక్షత వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సమావేశ హాలులో శుక్రవారం జరిగిన ఈ సమావేశంలో గీతాభాయి మాట్లాడారు. లింగ నిర్ధారణ పరీక్షలు నేరమన్నారు. భ్రూణ హత్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పబోవన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షకులుగా డాక్టర్ సాయికిరణ్, రాహుల్ నాయర్, ఉదయ్ కిరణ్ ,సోహెల్ పాల్గొన్న,ఈ కార్యక్రమంలో డాక్టర్ సుదర్శన్ డి పి యం ఓ , బి. శివసాంబి రెడ్డి ,బి. రాజేంద్ర కుమార్ .తారక రామారావు లు పాల్గొన్నారు.

క్రీడా పాఠశాలలో విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి-ఉయ్యూరు

కడపలోని క్రీడా పాఠశాలలో 4, 5 తరగతుల్లో ప్రవేశానికి మండల స్థాయిలో అర్హత కలిగిన విద్యార్థులను సోమ, మంగళవారాల్లో స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఎంపిక చేస్తున్నట్టు మండల స్పోర్ట్స్ కన్వీనర్ జీవీ రమణ తెలిపారు. మండలస్థాయిలో ఎంపికైన విద్యార్థులు జిల్లాస్థాయిలో ఈనెల 22 నుండి 26 వరకు గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో ఎంపిక చేయనున్నట్టు తెలిపారు. 4వ తరగతిలో ప్రవేశానికి 1 ఆగస్టు 2014 నుంచి 30 జూలై 2015 లోపు, 5వ తరగతిలో ప్రవేశానికి 01 ఆగ స్టు 2013 నుంచి 30 జూలై 2014 లోపు జన్మించి ఉండాలన్నారు. ఎత్తు, బరువుతో పాటు సామర్థ్య పరీక్షలైన 30 మీటర్ల ఫ్లయింగ్ స్పార్ట్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 800 మీటర్ల పరుగు అంశాలలో మండల స్థాయిలో ఎంపికలు ఉంటాయని తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు దగ్గరలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యా యులను సంప్రదించాలని పేర్కొన్నారు.


వైద్య పరికరాలను ప్రారంభిస్తున్న ఎంపి బాలశౌరి

వైద్య కళాశాలతో బందరుకు పూర్వవైభవం : ఎంపి

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

స్థానికంగా మెడికల్, నర్సింగ్ కాలేజీలు ఏర్పాటుతో బందరుకు పూర్ణ వైభవం వస్తుందని పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి అన్నారు. శనివారం ప్రభుత్వ సర్వోజన ఆస్పత్రిలో రూరల్ ఎలక్ట్రిఫీకెషన్ కార్పొరేషన్ (ఆర్ఇసి) కార్పొరేట్ సోషియల్ రెస్పన్సిబిలిటీ (సిఎస్ఆర్) నిధులు రూ 35 లక్షలతో అందించిన బ్లడ్ కంపొనెంట్స్ పరికరాలను ఎంపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలశౌరి మాట్లాడుతూ బ్లడ్ కాంపౌండ్స్ విభజించే పరికరాలు కొనడానికి రూ.33 లక్షలు, ప్రభుత్వ ఆసుపత్రికి, అవనిగడ్డ నియోజకవర్గంలో రెండు కమ్యూనిటీ సెంటర్ల నిర్మాణానికి రూ.1.50 కోట్లు ఆర్ఇసి ఆర్థిక సహకారం అందించిందని తెలిపారు. గతంలో భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ కంపెనీ అందించిన రూ.1.70 కోట్లతో ఏర్పాటుచేసిన సిటీ స్కాన్ కరోనా కాలంలో ఈ ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగపడిందన్నారు. నిరంతరం బందరు అభివృద్ధి కోసం ఫండ్స్ సమకూర్చడంలో కృషి చేస్తున్నానన్నారు. డాక్టర్ వృత్తి ఎంతో పవిత్రమైనదనీ, అలాంటి వృత్తిలో కొన్ని అవసరాలు ఉంటాయన్నారు. కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. బందరు మెడికల్ కాలేజీ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని చెప్పారు. సిఎస్ఆర్ ఫండ్స్ బందరు పార్లమెంటుకి పెద్ద మొత్తంలో తీసుకొచ్చింది తానేనన్నారు. మెడికల్, నర్సింగ్ కాలేజీలు ఏర్పాటుతో స్థానికంగా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. ప్రభుత్వాఆసుపత్రి వైద్య సేవలు పేద ప్రజలకు అందుబాటులోకి వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వెంకటేశ్వర్లు, హాస్పిటల్ సూపరింటెడెంట్ రమేష్, వైస్ ప్రిన్సిపాల్ ఆశాలత, మెడికల్ కాలేజ్ ప్రినిపాల్ విజయకుమారి, డాక్టర్ అల్లాడ శ్రీనివాస్, ఆర్ఈసికియం అధికారిణి జయంతి, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

దగానికి కైలే నివాళి

మొవ్వ : సిపిఐ పామర్రు నియోజకవర్గ కార్యదర్శి, ఉమ్మడి కృష్ణాజిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు దగాని సంగీతరావు ఆదర్శనేత అని పామర్రు శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ అన్నారు. దగాని సంగీతరావు ఈనెల ఒకటో తేదీన గుండెపోటుతో మరణించిన సంగతి పాఠకులకు విదితమే. మొవ్వ మండలంలోని కాజ గ్రామ శివారు మట్ల మాలపల్లిలోని సంగీతరావు గృహానికి వెళ్లి ఆయన భార్య దగాని బుజ్జి, కుమారుడు దగాని సుధాకర్, కుమార్తె, పిడిగే నాగరాణిలను పరామర్శించి ఓదార్చారు. ఆయన అల్లుడు ప్రజానాట్యమండలి గాయకుడు పిడిగే సుందరరావు తో కూడా మాట్లాడారు. గ్రామ ఉపసర్పంచ్ మందా శ్రీనివాసరెడ్డి, సీ.బీ.సీ.ఎన్.సీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంద్రపు సీమయ్య, సర్పంచ్ కొడాలి భవాని, పలువురు గ్రామస్తులు, అధికార పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పేదలను సంపన్నులను చేయడమే లక్ష్యం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

మాజీ మంత్రి, బందరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి కొల్లు రవీంద్ర ఆదేశాలతో మచిలీపట్నం నగర కార్పొరేషన్‌లో 1, 45వ డివిజన్‌లో శనివారం భవిష్యత్తు - గ్యారెంటీ, ఓటర్ లిస్టు వెరిఫికేషన్ కార్యక్రమం జరిగింది. తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో కరపత్రాలను నాయకులు ఇంటింటికి పంపిణీ చేశారు. ఓటర్ లిస్ట్ వెరిఫికేషన్ చేస్తూ ప్రజా సమస్యలను తెలుసుకున్నట్లు ఒకటో డివిజన్ మాజీ కౌన్సిలర్ బత్తిన మురళి వెంకట దాస్, 45 డివిజన్ ఇన్‌ఛార్జి పి.వి ఫణి కుమార్ కోరారు. టిడిపి అధికారంలోకి వస్తే ఇంటింటికి తెదేపా అమలు చేసే పథకాలను ప్రజలకు తెలియజేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఒకటో డివిజన్ నాయకులు సాతులూరి నాంచారయ్య, ఎన్.జగన్ మోహన్‌రావు, జిల్లా కార్యదర్శి చిల్లిముంత ప్రవీణ్ కుమార్,45 డివిజన్ యూనిట్ ఇన్‌ఛార్జి కొల్లేరు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలను పంపిణీచేస్తున్న నాయకులు

పశు పోషణలో మెళకువలు అవసరం

ప్రజాశక్తి-గన్నవరం

ఎన్టీఆర్ వెటర్నరీ కళాశాలలో శుక్రవారం పసుపు పోషణ విభాగం ఆధ్వర్యంలో పశుపోషణలో మెళకువలుపై అవగాహన సదస్సు జరిగింది. పశు పోషణ విభాగం హెచ్ ఓ డి రాజ్ కిషోర్ మాట్లాడుతూ పశు పోషణలో ఆధునిక పద్ధతులను పాటిస్తే మంచి పాల దిగుబడి పెరుగుతుందన్నారు. పోషకాలతో కూడిన ఆహారాన్ని పశువులకు అందించాలన్నారు. వెటర్నరీ కళాశాల అసోసియే డీన్ డాక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ పశువుల్లో వచ్చే వ్యాధులతో పాటు వాటి నిర్వహణ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించేందుకు సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రైతులు తెలుసుకున్న పద్ధతులను ఆచరణలో పెట్టాలన్నారు. పశువుల దాణా తయారీలో నూతన విధానం పాటించాలన్నారు. పాడి పశువుల్లో పాల ఉత్పత్తి పెరగడానికి తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ఈ సదస్సులో వీరపనేని గూడెం, బండారుగూడెం రైతులు పాల్గొన్నారు.

ఘనంగా రైతు దినోత్సవం

గుడివాడ : పేద బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలను అందించిన ఘనత వైఎస్ రాజశేఖరరెడ్డికే దక్కుతుందని పట్టణ వైసిపి అధ్యక్షుడు గొర్ల శ్రీను, సీనియర్ నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, మండలి హనుమంతరావు అన్నారు. శనివారం స్థానిక శరత్ థియేటర్‌లోని వైసిపి కార్యాలయంలో రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ పాలేటి చంటి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రేమల్లి నీలాకాంత్(పసి), ఏలేటి విలియం జోషి, మామిళ్ళ ఏలీసా, వెంపటి సైమన్, అల్లం సూర్యప్రభ, జ్యోతుల సత్యవేణి, అల్లం రామ్మోహన్, కొంకితల ఆంజనేయప్రసాద్, లోయ రాజేష్, జోగా సూర్యప్రకాష్, సింగవరపు జోసఫ్, తదితరులు పాల్గొన్నారు. 35వ వార్డులో వైసీపి నాయకులు ఏలేటి విలియంజోషి, కారే శ్రీనివాసరావు, సింగవరపు జోషఫ్, జోషిలు నిర్వహించారు.

పెనమలూరు : తాడిగడప పురపాలక సంఘం పరిధి కానూరులో వైఎస్ రాజశేఖర్ రెడ్డి జన్మదినం సందర్భంగా చిత్రపటానికి పెనమలూరు మైనార్టీ నాయకులు మహమ్మద్ సిద్దిక్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

నాలుగో తరగతి ఉద్యోగుల ఎన్నికలు ఏకగ్రీవం

- ఆదినారాయణ శ్రీనివాసరావు ప్యానల్ విజయం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఆంధ్రప్రదేశ్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం ఎన్టీఆర్ జిల్లాకు జరిగిన ఎన్నికలలో ఏకగ్రీవంగా ముగిశాయని ఆదినారాయణ శ్రీనివాసరావు ప్యానెల్ కు సంబంధించిన అభ్యర్థులంతా జిల్లా కార్యవర్గానికి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని జిల్లా ఎన్నికల అధికారి, రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తెలియజేశారు. స్థానిక గాంధీ నగర్ లోని ఎన్జీవో హెూం లో శనివారం జరిగిన నాలుగో తరగతి ఉద్యోగుల ఎన్నికలలో ఎన్. చంద్రశేఖర్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. మొత్తం తొమ్మిది పోస్టులకు జరిగిన ఎన్నికలలో 9 నామినేషన్ లు మాత్రమే దాఖలయ్యాయి కాబట్టి మొత్తం అందరిని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. నేటి నుంచి ఈ కార్యవర్గానికి మూడు సంవత్సరాల వరకు కాల పరిమితి ఉంటుందని తెలిపారు. రిజిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ కి చెందిన ఎ. ఆదినారాయణ జిల్లా అధ్యక్షుడు గా, ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ కు చెందిన టి. శ్రీనివాస్ కార్యదర్శిగా, సహాధ్యక్షుడుగా వి. రాంప్రసాద్ (ఎన్ సి సి డిపార్ట్మెంట్), ఉపాధ్యక్షులుగా ఆర్. రమేష్ (ఐటిఐ డిపార్ట్మెంట్) ఎన్. నాగమణి (ఎస్ ఆర్ ఆర్ కాలేజ్), జాయింట్ సెక్రటరీగా డివిజి ప్రసాద్, (ఇరిగేషన్ డిపార్ట్మెంట్) సునీల్ నాయక్ (రవాణా శాఖ) కార్యనిర్వాహక కార్యదర్శిగా డీవీ సురేష్ (పశుసంవర్ధక శాఖ), కోశాధికారిగా ఎస్. కె. మౌలా (కోపరేటివ్ డిపార్ట్ మెంట్) ఎన్నికైనట్లు ప్రకటించారు. ఎన్నికల ఫలితాలు విడుదల చేసిన తర్వాత జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ అధ్యక్షుడు జేఏసీ చైర్మన్ విద్యాసాగర్ ప్రసంగించారు. నాలుగో తరగతి ఉద్యోగుల సమస్యలపై, ప్రయోజనాలపై కొత్త కార్యవర్గం కృషి చేస్తుందని దానికి జిల్లా జేఏసీ పూర్తి మద్దతు ఇస్తుందని తెలిపారు. ఉద్యోగులకు సంబంధించిన సరెండర్ లీవులు మిగిలిన బిల్లులపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమానికి మరో ముఖ్యఅతిథిగా నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోపాలకృష్ణ మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లా యూనిట్ జిల్లాలోనే కాదు రాష్ట్ర సంఘానికి కూడా ఎంతో కీలకమైన యూనిట్ అని కొత్తగా ఎన్నికైన కార్యవర్గం జిల్లాలోని విషయాలతో పాటు రాష్ట్ర సంఘానికి కూడా పూర్తి చేదోడుగా ఉండాలని కోరారు. నాలుగో తరగతి ఉద్యోగులకు సంబంధించిన అనేక సమస్యలను ఉద్యోగులు రాష్ట్ర అధ్యక్షుడి దృష్టికి తీసుకువచ్చారు. వాటన్నిటినీ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తామని గోపాలకృష్ణ తెలిపారు. జిల్లా ఎన్జీవో సంఘ కార్యదర్శి ఎండి ఇక్బాల్ నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని అభినందించారు. అనంతరం ఎన్నికల అధికారి నూతనంగా ఎన్నిక కాబడిన అభ్యర్థులు అందరితో ప్రతిజ్ఞ చేయించి ప్రమాణ స్వీకార కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమానికి వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన నాలుగో తరగతి ఉద్యో గులు పెద్ద ఎత్తున పాల్గొని నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి అభినందనలు తెలియజేస్తూ పూలదండలతో ముంచెత్తారు.

మంచినీరు పంపిణీ చేయండి

- 50 డివిజన్ కార్పొరేటర్ సత్యబాబు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : దుర్వాసన లేకుండా మంచి నీరు పంపిణీ చేయాలని 50 డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు వివిఎంసి అధికారులకు విజ్ఞప్తి చేసారు. 50వ డివిజన్ మహంతిపురం, పరశురామయ్య వీధి బెజ్జల మెడ సందు, బంక కామరాజు వీధి గున్నబతుల అచ్చయ్య వీధి, మంచినీటి సమస్య పరిష్కారం కై మున్సిపల్ కమిషనర్కి ఇచ్చిన ఫిర్యాదు మేరకు శనివారం వాటర్ సప్లై విభాగపు డిఇ శివాజీ ఏఈ రాజేష్ కార్పొరేటర్ బి సత్యబాబు కలిసి ఆయా ప్రాంతాల్ని సందర్శించడం పరిశీలించారు. ఈసందర్భంగా ప్రజలు మంచినీటి సరఫరా తగినంతగా రావడం లేదని, మధ్య మధ్యలో మంచినీరు దుర్వాసన తో కూడిన మురుగునీరు వస్తోందని వివరించారు. మురుగు కాలువలో ఉన్న మంచినీటి పైపులను ఈ సందర్భంగా గుర్తించారు. వాటిని మార్పు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. కొత్తగా వేసిన పైప్ లైన్ కి కనెక్షన్లు మార్పు చేస్తామన్నారున. పాడైన బోరింగ్ రిపేర్లు చేస్తామని తెలిపారు. పాడైపోయిన పైప్‌లైన్‌లో స్థానంలో కొత్త వాటర్ పైపులు ఏర్పాటు చేస్తామన్నారు. క్లోరినేషన్ తగినంతగా ఉండేటట్లు తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఊరు చెరువు అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : జిల్లాలో ఎక్కడా లేనివిధంగా ఊర చెరువును అభివృద్ధి చెయ్యనున్నట్లు ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు. శనివారం జగ్గయ్యపేట పట్టణంలోని చెరువు బజార్ నందు 10 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసే ఊర చెరువు పనులను రాష్ట్ర ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సహకారంతో జగ్గయ్యపేట పట్టణంలోని ఊర చెరువును ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. హైదరాబాదులో ట్యాంక్ బండ్, ఖమ్మం లకారం పార్క్ వలె చుట్టూ వాకింగ్ ట్రాక్, బోటు షికారు, ఓపెన్ జిమ్ వంటివి ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కౌన్సిలర్ పందుల రోశయ్య, నాయకులు ఫిరోజ్ ఖాన్, తన్నీరు నాగేంద్ర, వేముల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యుడంటే దేవుడితో సమానం :

ఎఎమ్‌డి ఇంతియాజ్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : వైద్యున్ని దేవునితో పోలుస్తారని గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ ముఖ్యకార్య నిర్వహణాధికారి ఎ.ఎమ్.డి. ఇంతియాజ్ పేర్కొన్నారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం విజయవాడలోని పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ లోని సెల్ఫ్ కాన్ఫరెన్స్ హాల్‌లో జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా కవి సమ్మేళనం, 'వైద్యరత్న' పురస్కార ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యులు బిదాన్ చంద్ర రాయ్ జయంతిని వైద్యుల దినోత్సవం జరుపుతారు. బి.సి.రాయ్ గొప్ప రాజకీయవేత్త, మానవతావాది అని ఆయన సేవల్ని కొనియాడారు. డాక్టర్ సమరం మాట్లాడుతూ కనిపించని దేవుడికంటే కనిపించే వైద్యుణ్ని దేవుడిగా భావిస్తారని వివరించారు. అనంతరం అవార్డు గ్రహీతలు డాక్టర్ కోడే ప్రభాదేవి, డాక్టర్ జాన్ బాబు, డాక్టర్ నీరజ్ కాంత్ లను వైద్యరత్న అవార్డుతో, ఎల్.వి.ఎన్.ప్రసన్న కుమార్, నవరం రోజీ రంజిత, గుజ్జర్ సిద్ధార్థ లను సేవారత్న అవార్డుతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా వేముల హజరత్తయ్య గుప్తా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో గాంధీ దేశం సోషల్ వెల్ఫేర్ ట్రస్ట్ ఫౌండర్ ఆర్. ఆర్ గాంధీ నాగరాజన్, డాక్టర్ కొండూరు హరి నారాయణ రెడ్డి, అసోసియేషన్ అధ్యక్షులు కె.మురళీ మోహన్ రాజు, కవులు రిజీనా, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మకు సారె సమర్పణ

ప్రజాశక్తి - వన్ టౌన్ : ఆషాఢ మాసం సందర్భంగా శనివారం శ్రీ భ్రమరాంబికా మల్లిఖార్జున స్వామి వారి దేవస్థానం, శ్రీశైలం నుండి ఆలయ చైర్మన్ రెడ్డివారి చక్రపాణి రెడ్డి దంపతులు, ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎస్ లవన్న దంపతులు మరియు ట్రస్ట్ బోర్డు సభ్యులు అమ్మవారికి ఆషాఢ సారె సమర్పించుటకు విచ్చేశారు. వీరికి దుర్గగుడి కార్యనిర్వహణాధికారి దర్బముళ్ల భ్రమరాంబ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం వీరు అమ్మవారిని దర్శనం చేసుకొని అమ్మవారికి సారె సమర్పించారు. అనంతరం వీరికి ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం చేయగా కార్యనిర్వహణాధికారి శ్రీ అమ్మవారి ప్రసాదములు, శేషవస్త్రము, చిత్రపటం అందజేసినారు. శ్రీశైలం దేవస్థానం వారు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం కార్యనిర్వాహణాధికారికి శ్రీశైలం దేవస్థానం శేషవస్త్రం, ప్రసాదములు మరియు చిత్రపటము అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉప కార్యనిర్వాహణాధికారి పి గురుప్రసాద్, స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద శర్మ , ట్రస్ట్ బోర్డు సభ్యులు బుద్దా రాంబాబు, కట్టా సత్తయ్య, సహాయ కార్యనిర్వాహణాధికారి పి. చంద్రశేఖర్ , శ్రీశైలం దేవస్థానం అర్చకులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలే, రాజశేఖరరెడ్డి విగ్రహాలు ప్రారంభం

ప్రజాశక్తి - భవానీపురం : భవానిపురం బిసి సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు బెవర నాగేశ్వరావు, అధ్యక్ష కార్యదర్శులు ఎం.తిరుప తిరావు యాదవ్, ఎస్పీ. శేషగిరిరావుల ఆధ్వర్యంలో హెచ్.బి. కాలనీలో ఏర్పాటు చేసిన సామాజిక తత్వవేత్త, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, మహాత్మ జ్యోతిరావు పూలే, మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలను పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు, మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు, మేయర్ భాగ్యలక్ష్మి చేతుల మీదగా శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ చేశారు. తదుపరి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా కేక్ కట్ చేశారు.43వ డివిజన్ కార్పొరేటర్ బాపతి కోటిరెడ్డి, భవానిపురం బీసీ సంక్షేమ సంఘం నాయకులు అంకాని నాగరాజు, పి. రాంబాబు, ఏ.వి.ఎస్.ఎన్ ప్రసాద్, కె.నాగమల్లేశ్వరరావు, టి.పూర్ణయ్య పాల్గొన్నారు.

ఐద్వా ఆధ్వర్యంలో నిరసన చేస్తున్న దృశ్యం

అధిక ధరలపై ఐద్వా నిరసన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : నిత్యావసర సరుకుల ధరలను తగ్గించాలని, అలాగే టమాట, మిర్చి కూరగాయల ధరలను తగ్గించాలని ఐద్వా పశ్చిమ నగర కార్యదర్శి గాదె ఆదిలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టమాట ధర మార్కెట్ లో అధికంగా ఉందని, పేద, మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో లేదని, ప్రభుత్వం రైతు బజార్లలో టమాట తక్కువ ధరకు అమ్మాలని కోరుతూ ఐద్వా పశ్చిమ కమిటీ శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గాదె ఆదిలక్ష్మి మాట్లా డుతూ టమాటా, మిర్చి రైతు బజార్లో తక్కువ రేట్లకు ప్రజలకు అందజేయాలని, రేషన్ డిపో ద్వారా రైస్ వ్యాన్ ద్వారా కానీ టమాటా మిర్చి అన్ని రకాల కూరగాయలు కూడా అందజేయాలని, రేషన్ డిపోలో పామాయిల్ కందిపప్పు కూడా అందజేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఐద్వా సీనియర్ నాయకురాలు వి.రవణమ్మ, వి.స్వప్న, వసుంధర ఎస్.కె ఫాతిమా కే. శ్యామల పాల్గొన్నారు.

ఎస్ఆర్‌కె కళాశాలకు యుజిసి అటానమస్ హోదా

ప్రజాశక్తి- ఎడ్యుకేషన్ : ఎస్.ఆర్.కె. ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజిసి) అటానమస్ హెూదాను ప్రధానం చేశారు. ఇంజనీరింగ్ విద్యలో నూతన విధానాలకు నాంది పలికి ప్రతి విద్యార్థికి ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చు కోవడానికి అవసరమైన సాంకేతిక విద్యను మరియు నైపుణ్యతను పెంపొందించడంలో ప్రతిష్టాత్మక సంస్థగా ఎదుగుతున్న యస్.ఆర్.కె.ఐ.టికు 10 ఏళ్ల పాటు స్వయం ప్రతిపత్తి హెూదాను యుజిసి మంజూరు చేసిందని కళాశాల సెక్రటరీ శ్రీ బోయపాటి శ్రీకృష్ణ తెలిపారు.విద్య, పరిశోధన మరియు ఆవిష్కరణల పట్ల గల అంకిత భావం మరియు నిబద్ధతకు యస్.ఆర్.కె.ఐ.టి నాక్ ఏ గ్రేడ్ పొందిన విషయం తెలిసిందే అన్నారు. ఈ స్వయం ప్రతిపత్తి హెూదా విద్య, పరిశోధనా నైపుణ్యం యొక్క స్థిరమైన సాధనకు నిదర్శనంగా ఉందన్నారు. సంస్థనందు గల విశిష్ట అధ్యాపకులు మరియు అత్యుత్తమ మౌళిక సదుపాయాల ద్వారా విద్యార్థులలో విమర్శనాత్మక ఆలోచన మరియు సజనాత్మక, సమగ్ర సామాజిక అభివృద్దిని ప్రోత్సహించే వాతావరణం కల్పించడం ద్వారా తమ నిజమైన నిబద్ధతను తెలియజేస్తున్నదన్నారు.ఈ స్వయం ప్రతిపత్తి హెూదా ద్వారా కళాశాలలో గల బి.టెక్., ఎం.టెక్, ఎంబిఏ, ఐఎంబిఎ, ఎంసిఏ కోర్సుల నందు పారిశ్రామిక రంగానికి అవసరమైన నూతన కోర్సులను నేర్పుకొనుటకు వినూత్న బోధన అభ్యాస పద్ధతులను అవలంబించి విద్యార్థులను ప్రపంచ ప్రమాణా లకు అనుగుణంగా తీర్చిదిద్దేందుకు అవకాశం కల్పిస్తుం దన్నారు. జాతీయ నూతన విద్యా విధానం 2020కు అనుగుణంగా విద్యార్థులకు అనేక ప్రయోజనాలను మరియు వారి సర్వతోముఖాభివృద్ధికి నూతన సిలబస్ ను మరియు విద్యార్థుల పనితీరును మూల్యాంకనం చేసి సొంతంగా పరీక్షలు నిర్వహించే అధికారాన్ని కలిగి పారదర్శకత మరియు విద్యార్థుల పురోగతిని అంచనా వేయడంలో సమయపాలన నిర్వహిస్తూ ప్రసిద్ధ బహుళ జాతి కంపెనీలలో ఉద్యోగాలు విద్యార్థులనువెతుక్కుంటే వచ్చే అవకాశాలను కల్పిస్తున్న దన్నారు. ఈ సందర్భంగా ఈ సెక్రటరీ బోయపాటి క్రిష్ణ, ప్రిన్సిపాల్ డాక్టర్ యం. ఏకాంబరం నాయుడుని, ఏ.వో. బి. ప్రతాప్‌ని, అన్ని విభాగాధిప కులను, బోధనా మరియు బోధనేతర సిబ్బందిని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు చేసిన కృషిని అభినందించారు.

వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి ఘన నివాళి

ప్రజాశక్తి-యంత్రాంగం

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి కార్యక్రమాలు జిల్లాలోని పలు ప్రాంతాల్లో శనివారం జరిగాయి. అవనిగడ్డ : వైసిపి కార్యాలయం, ఆర్టీసీ బస్టాండ్ సెంటర్‌లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దివి మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొక్కిలిగడ్డ

అవనిగడ్డలో

గన్నవరంలో

పమిడిముక్కల మండలంలో

వీర వెంకటేశ్వరరావు, ఎంపీపీ తుంగల సుమతిదేవి, జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, సర్పంచ్ గోరుముచ్చు ఉమా, వైస్ ఎంపీపీలు పులిగడ్డ పిచ్చేశ్వరరావు, దిడ్ల కిరణ్, వైసిపి నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాష, ఉపసర్పంచ్ కోడూరు సత్యనారాయణ, ఎంపిటిసిలు అవనిగడ్డ స్వర్ణకుమారి, తోట గణేష్, మాజీ సర్పంచులు నులుకుర్తి పృథ్వీరాజు, సైకం బాబురావు, రాధా రంగా మిత్రమండలి దివి యూనిట్ అధ్యక్షులు రాజనాల మాణిక్యాలరావు, వైసీపీ నాయకులు అన్నపురెడ్డి వెంకటస్వామి, చింతలపూడి బాలు, రైతు నాయకులు సామర్ల రాముడు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల పార్టీ అధ్యక్షులు దిడ్ల వీర రాఘవులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు కాగితాల సుదర్శన్‌రావు, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ గౌస్, నాయకులు జరుగు నాగరాజ్యం, సనకా కుటుంబరావు, ఆది రామ్మోహనరావు తదితరులు పాల్గొన్నారు. **గన్నవరం :** స్థానిక వైసిపి కార్యాలయంలో పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ అనగాని రవి,పార్టీ నాయకులు కాసర్నేని గోపాలరావు, తోట వెంకయ్య,పడమట సురేష్,నీలం బాలు,కైలే శివకుమార్,సామల ఆంజనేయులు,షేక్ కరిముల్ల, మెండెం రాంబాబు తదితరులు పాల్గొన్నారు. **చల్లపల్లి :** చల్లపల్లి ప్రధాన కూడలిలో నాయకులు కేక్ కట్‌చేసి మిఠాయిలు, కేకు పంచిపెట్టారు. జెడ్పీటీసీ రాజులపాటి కళ్యాణి మాట్లాడారు. హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు రాజులపాటి శివప్రసాద్, వైసిపి నాయకులు మోపిదేవి ద్వారకానాథ్, తుమ్మల వెంకటేశ్వరరావు, రాష్ట్ర ఉర్దూ అకాడమీ పాలకమండలి సభ్యురాలు షేక్ దిల్షాద్ నజరానా, పిఎసిఎస్ అధ్యక్షులు పాగోలు నాగ సీతారామారావు (ఫణి), ప్రభుత్వాసుపత్రి డైరెక్టర్ అబ్దుల్ కరీం, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ, బీసీ మైనార్టీ సంఘ అధ్యక్షులు పఠాన్ కరిముల్లా ఖాన్, పార్టీ నాయకులు వెనిగళ్ళ తారక జగదీష్, లంక రాజు, లంక జాస్మిన్, మేరుగు రమేష్, పిన్నిగంటి రవి, పరుచూరి వెంకన్నబాబు, బళ్ళ మధుసూధన రావు, రాజులపాటి బద్రి, జేసీఎస్ మండల కన్వీనర్ యడ్ల జగదీష్, దాసి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. సర్పంచులు కళ్ళేపల్లి లక్ష్మీ నాంచారమ్మ, డొక్కు నాగేశ్వరరావు, తోట శ్రీనివాసరావు, మాతంగి రమ్య, గౌరిపర్తి సురేష్, వల్లూరి ఉమా ఆధ్వర్యంలో స్థానిక నాయకులు వాలంటీర్లు పాల్గొన్నారు. **పెదపారుపూడి :** పెదపారుపూడి చెరువుగట్టు సెంటర్లో పామర్రు శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ వైఎస్సార్ విగ్రహానికి శనివారం పూలమాల వేసి నివాళులర్పించారు. వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. **బంటుమిల్లి :** బంటుమిల్లి లక్ష్మీపురం సెంటర్లో నాగేశ్వరావుపేట బస్సు షెల్టర్ వద్ద మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించారు. బంటుమిల్లి ఎంపీపీ వెలివిల చిన్నబాబు, మండల కన్వీనర్ మల్లిశెట్టి రాజబాబు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పాలడుగు బాబురావు, వైస్ ఎంపీపీ ఒడిమి చిన్నారి బాబు, తిరుమాని శ్రీనివాసరావు, మట్ట నాగబాబు, ఎంపిటిసి కమల్ భాష, మద్దాల నరేష్, మలపరాజు గూడెం ప్రెసిడెంట్ దూసనపూడి అవతారం, అర్జరామ్‌కి, గౌరిశెట్టి కొండలరావు, యనుముల కొండ, పోలగాని వెంకటేశ్వరావు, గ్రుద్దటీ శ్రీనివాస్ (బొమ్మ), బుజ్జి పాము పుష్ప, అలీమ్ తదితరులు పాల్గొన్నారు. **హనుమాన్ జంక్షన్ (గన్నవరం) :** బాపులపాడు మండలం వీరవల్లి గామంలో గ్రామ వైఎస్సాఆర్ సిపి పార్టీ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. గూడవల్లి సుధాకర్, జిల్లా కార్యదర్శి కోడేబోయిన బాబీ, పిఏసిఎస్ ఛైర్ పర్సన్ అల్లాడి థెరిస్సా, ఎంపిటిసి దూసరి నిర్మల, రాయి ప్రభుకుమార్, రాయి గోపాలకృష్ణ, పిల్లా నాగరాజు, పులవర్తి సుబ్బారావు, చాంద్ర బుజ్జి, బొడ్డు యోహాను రాజు, వేము శిలువరాజు, మండాది ప్రవీణ్, హేమలత, భాగ్యవతి తదితరులు పాల్గొన్నారు. **పమిడిముక్కల :** పమిడిముక్కల మండలంలోని వీరంకిలాకు, కపిలేశ్వరపురం, పమిడిముక్కలలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పమిడిముక్కల మండల వైసిపి అధ్యక్షులు యలమంచిలి గణేష్, నాయకులు పాతూరు చంద్రపాల్, శొంఠి వెంకటేశ్వరరావు, పమిడిముక్కల మండల పరిషత్ ఉపాధ్యక్షులు కొడమంచిలి మహేష్, గంజాల సీతారామయ్య, నాయకులు మన్నె కిషోర్, పెనుమత్స రమేష్, మారపాక మహేష్, కొక్కిలిగడ్డ ఆనంద్, కో ఆప్షన్ సభ్యులు దినాయత్ ఆలీ, నాయకులు వేమూరి రమేష్, వెంకటేశ్వరావు, బొల్లా రాంబాబు, రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ కంబపు రాంబాబు, అజీజ్, వీరంకి చిరంజీవి, యేనుగు వెంకటేశ్వరరావు, కొడాలి ఏసుపాదం, కపిలేశ్వరపురంలో గ్రామ సర్పంచి బ్యాలా నాగమణి, ఎంపీటీసీ సభ్యులు మరీదు రాజ్యలక్ష్మి, అంకకుమారి, కూరపాటి రాణి పాల్గొన్నారు. **ఘంటసాల :** ఘంటసాల ప్రధాన సెంటర్‌లో వైసిపి జెండాను వైసీపీ సీనియర్ నేత గొర్రెపాటి గోపాలకృష్ణ ఆవిష్కరించారు. జడ్పీటీసీ తుమ్మల మురళీ కృష్ణ, ఘంటసాల ఎఎంసి ఛైర్మన్ వేమూరి వెంకట్రావు, జేసిఎస్ కన్వీనర్ వేమూరి ప్రవీణ్, వైసీపీ మండల కార్యదర్శి దిరిశం పిచ్చేశ్వరరావు, సర్పంచ్లు రాచూరి ప్రసాద్ బాబు, ముళ్ళపూడి పట్టాభి రామారావు, పిఏసీఎస్ చైర్పర్సన్లు వేమూరి రత్నశేఖర్, గల్లా గిరీష్, నేతలు పడమట వీరకుమార్, పాల సోమేశ్వరరావు, దోనే వెంకటేశ్వరరావు, కొడాలి గంగాధరరావు పాల్గొన్నారు..

పెదపారుపూడి మండలంలో

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

వైసిపి నాయకుడు బొల్లా రాంబాబు

ప్రజాశక్తి-పమిడిముక్కల

అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అమలు చేయటమే రాష్ట్రప్రభుత్వ లక్ష్యమని వైసిపి నాయకుడు బొల్లా రాంబాబు చెప్పారు. ఆయన ప్రజాశక్తికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నూతనంగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా పూర్తిస్థాయిలో పారదర్శకంగా సంక్షేమ పథకాల అమలుపై పర్యవేక్షణ జరుగుతుందన్నారు. ఈనెల ఒకటో తేదీ నుంచి 30వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా గ్రామ, వార్డు సచివాలయాల్లో జగనన్న సురక్ష క్యాంపులు ఎంతో ఉత్సాహ పూరితవాతావరణంలో జరుగుతున్నాయని చెప్పారు. ప్రజలకు పక్కాగా ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు అందించే లక్ష్యంతో 'జగనన్న సురక్ష' క్యాంపులను ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. రాష్ట్రంలోని ప్రజలందరికీ 100 శాతం ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సేవలు అందించడమే లక్ష్యంగా ప్రారంభించిందన్నారు. అర్హులైన ఏ ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమం, సేవలు అందలేదనే పరిస్థితి ఉండరాదనే లక్ష్యంతో సీఎం జగన్ 'జగనన్న సురక్ష'ను ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నారని చెప్పారు. జగనన్న సురక్ష పథకం ద్వారా 11 రకాల ప్రభుత్వ ధృవీకరణ పత్రాలను ఉచితంగా అందజేస్తున్నారన్నారు. నవరత్నాలు పథకాల ద్వారా సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్ని తరగతుల ప్రజల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. విద్యారంగం బలోపేతం చేయటానికి అమ్మఒడి, నాడు-నేడు, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన వంటి పథకాలు ఎంతగానో దోహదపడుతున్నాయన్నారు. నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా వైఎస్సార్ జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయని వివరించారు.

డాక్టర్ వైఎస్సార్ పశువ్యాధి నిర్ధారణ కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

స్థానిక పశువుల సంతశాలలో నియోజకవర్గ స్థాయి డాక్టర్ వైఎస్ఆర్ పశువ్యాధి నిర్ధారణ ప్రయోగశాలను జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎం.ఎస్.ఎ.దివాకర్ శనివారం

డాక్టర్ వైఎస్సార్ పశువ్యాధి నిర్ధారణ కేంద్రంలో పశువైద్యశాఖ అధికారులు

ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రయోగశాల వల్ల నియోజకవర్గ స్థాయిలో పశువులకు వచ్చే వివిధ వ్యాధులను ఈ ప్రయోగశాల ద్వారా నిర్ధారించి పశువులకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. పశు పోషణలో ఆధునిక పద్ధతులను పాటిస్తే మంచి పాల దిగుబడి పెరుగుతుందన్నారు. పోషకాలతో కూడిన ఆహారాన్ని పశువులకు అందించాలన్నారు. పశు పోషణలో ఆధునిక పద్ధతులను పాటిస్తే మంచి పాల దిగుబడి పెరుగుతుందన్నారు. పోషకాలతో కూడిన ఆహారాన్ని పశువులకు అందించాలన్నారు. పశువుల్లో వచ్చే వ్యాధులతో పాటు వాటి నిర్వహణ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించేందుకు సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రైతులు తెలుసుకున్న పద్ధతులను ఆచరణలో పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొడాలి సురేష్, జిల్లా వ్యవసాయ మండలి సలహాదారులు పెన్నేరు ప్రభాకరరావు, స్థల దాత, గుడ్లవల్లేరు పశువుల సంత గ్రామాభివృద్ధి కమిటీ మెంబర్ ఈడ్పుగంటి ఉమామహేశ్వరరావు, మాజీ సర్పంచ్ వల్లభనేని సుబ్బారావు చౌదరి, ఉపసంచాలకులు డాక్టర్ జగన్నాథరావు, సహాయ సంచాలకులు డాక్టర్ లక్ష్మీనారాయణ, ఏరియా వెటర్నరీ హాస్పిటల్స్ పరిధిలోని పనిచేసే పశు వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

పంచ్ ప్రభాకరరెడ్డిని అరెస్ట్ చేయాలి

ప్రజాశక్తి-చల్లపల్లి

ఎన్నారై సోషల్ మీడియాకు చెందిన పంచ్ ప్రభాకరరెడ్డిని అరెస్ట్ చేయాలని ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక బస్టాండ్ సమీపంలో కృష్ణాజిల్లా ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అనుబంధం రేపల్లె పాయింట్ వద్ద శనివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు, ఆ సంఘ మాజీ గౌరవ అధ్యక్షులు వెనిగళ్ళ వసంతరావు మాట్లాడారు. దేశంలో రాజకీయ పార్టీలు ఒకరిపై మరొకరు విమర్శించుకోవడం సహజమన్నారు. పంచ్ ప్రభాకర్ రెడ్డి గత నాలుగు సంవత్సరాలుగా దళితులను అసభ్య పదజాలంతో దూషిస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడం మంచిది కాదని హితవు పలికారు. దళితుల మనోభావం దెబ్బతినేలా ప్రవర్తిస్తున్న వ్యక్తిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి జైలుకు పంపాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షులు రావుల దావీదు, నాయకులు చందోలు జయపాల్, పైడిపాముల వెంకన్న, బత్తుల బ్రహ్మం, గుంటూరు రాజు తదితరులు పాల్గొన్నారు.

నిరసనలో పాల్గొన్న వసంతరావు, ఆటో డ్రైవర్లు

పశువులకు మెరుగైన వైద్య సేవలు

ప్రజాశక్తి-అవనిగడ్డ

రాష్ట్రంలో పశువులకు కూడా మెరుగైన వైద్య సేవలు అందించాలనేది రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు తెలిపారు. శనివారం అవనిగడ్డ పశు వైద్యశాల ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటుచేసిన వైఎస్సార్ పశు వ్యాధి నిర్ధారణ ప్రయోగశాలను ఎమ్మెల్యే రమేష్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా రమేష్‌బాబు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 154 పశు వ్యాధి ప్రయోగశాలలను ఏర్పాటు చేయాలని సీఎం జగన్ సంకల్పించారన్నారు. మొట్టమొదట 70 ప్రయోగశాలలను శనివారం ప్రారంభమయ్యాయన్నారు. వీటి ద్వారా 215 రకాల వైద్య పరీక్షలు అందుబాటులోకి రానున్నాయన్నారు. తొలుత ఎమ్మెల్యే పశు వ్యాధి నిర్ధారణ ప్రయోగశాలను రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈనెల 7 నుండి 14వ తేదీ వరకు నిర్వహించే పశుగ్రాస వారోత్సవాలను పురస్కరించుకొని రైతులకు సబ్సిడీపై పశుగ్రాస విత్తనాలను పంపిణీ చేశారు. అనంతరం మినరల్ మిక్సర్ ను కూడా రైతులకు అందజేశారు. పశు వైద్యశాల ప్రాంగణంలో పాత భవనాన్ని పడగొట్టేందుకు చర్యలు తీసుకోవాల్సిందిగా ఎడి బి.సాంబశివరావు ఎమ్మెల్యేను కోరారు. ఆర్ అండ్ బి డిఇఇ జి.వరలక్ష్మి వచ్చి పరిశీలించారు. ఏడి బి సాంబశివరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, డిడి డాక్టర్ రమణయ్య, ఎంపీపీ తుంగల సుమతి దేవి, జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, వైసిపి నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, వైసిపి మండల కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాష, పశువైద్య శాఖ వైద్యులు పాల్గొన్నారు.

పశువైద్యులతో మాట్లాడుతున్న సింహాద్రి రమేష్‌బాబు

మొదటి పేజీ తరువాయి

రాజేష్ ప్రస్థానం పోరాటాలతోనే ప్రారంభం

మాల్యాద్రి, సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసిహారావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.రఘు, జ్యోతి, ఏలూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డిఎన్‌వి.ప్రసాద్ పాల్గొన్నారు. జోహార్ రాజేష్...పోరాడుతాం పోరాడుతాం రాజేష్ ఆశయాల కోసం అంటూ పెద్దపెట్టున నినదించారు. సిపిఎం గుడివాడ పట్టణ కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి, పార్టీ నాయకులు బి.శ్రీనివాస్, సిహెచ్.శివ నాగమల్లేశ్వరరావు, దండుబోయిన త్రిమూర్తులు, కలిదిండి మండల కార్యదర్శి ఎస్.మహంకాళి రావు, గోసంగి వినోద్, సిపిఐ కష్ణాజిల్లా సమితి సభ్యులు గూడపాటి ప్రకాష్ బాబు తదితరులు రాజేష్ భౌతికకాయన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

ప్రజా సంఘాల నేతల నివాళి

సిఐటియు కృష్ణాజిల్లా అధ్యక్షులు చౌటుపల్లి రవి, నాయకులు పి.పవన్, కలిదిండి మండల కార్యదర్శి చిన్నం శ్రీకాంత్, వ్యవసాయ కార్మిక సంఘం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్, ఏలూరు, భీమవరం, గుంటూరు జిల్లాల కార్యదర్శులు జక్కంశెట్టి సత్యనారాయణ, పిల్లి రామకష్ణ, ఈమని అప్పారావు, కృష్ణాజిల్లా నాయకులు ప్రభుదాస్, కలిదిండి మండల కార్యదర్శి జక్కుల మహేష్, పిఎన్‌యు కృష్ణాజిల్లా అధ్యక్షులు కె.కొండల బాబు, జిల్లా నాయకులు పి.వీరమ్మ, కెవిపిఎస్ ఏలూరు జిల్లా అధ్యక్షులు ముగం సురేష్, డివైఎఫ్‌వై కృష్ణాజిల్లా కన్వీనర్ టి.బాజీ బాబు, గుడివాడ పట్టణ కార్యదర్శి టి.లక్ష్మణరావు, ఉయ్యూరు మండల కార్యదర్శి బి.రాజేష్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు కొండ, ఐద్వా ఉమ్మడి కృష్ణాజిల్లా మాజీ కార్యదర్శి పిన్నమనేని విజయ, గుడివాడ పట్టణ కార్యదర్శి పి.రజిని, అరుణ, తెలుగు రైతు సంఘం రాష్ట్ర నాయకులు చల్లగుళ్ల సుబ్రహ్మణ్యేశ్వరరావు, ప్రజాశక్తి జిల్లా బాధ్యులు సిహెచ్.కష్ణ ప్రసాద్, గుడివాడ డివిజన్ ఇన్చార్జి టిజి.ప్రకాష్, శంకరంపాడు సర్పంచ్ కైలే సుబ్బారావు, సింగనపూడి పిఎసిఎస్ అధ్యక్షులు ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి రాధిక, జనసేన జిల్లా కార్యదర్శి కొదమల గంగాధరరావు, హిందూ మాల, క్రిస్టియన్ మాలల పరిరక్షణ సమైక్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.గాబ్రియల్, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు తదితరులు రాజేష్ భౌతికకాయన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు.

డెల్టా...ఉల్టా...

స్లూయిజ్‌లు కనీస మరమ్మతులకు నోచుకోలేదు. అధిక వర్షాలు, కాల్వల ద్వారా చేరిన నీరు డ్రెయిన్లలో ఎగదన్ని సమీపంలోని నాలుగు వేల ఎకరాల్లో వరి పంట ముంపునకు గురవుతోంది. ఏటా నష్టాలు రావడంతో గత ఏడాది 17వ కాల్వ కింద 750 ఎకరాలకు సంబంధించిన రైతులు క్రాప్ హాలిడే ప్రకటించారు. ఈఏడాది సైతం డ్రెయిన్లకు మరమ్మతులు నిర్వహించలేదు. దీంతో ఈ నాలుగు వేల ఎకరాల్లో సాగు ప్రశార్ధకంగా మారింది. వరుసగా నాలుగేళ్లపాటు ఎదుర్కొంటున్న పరిస్థితిని ఆధారం చేసుకుని ఈ ప్రాంతాల్లోని వరి మాగాణుల్లో చెరువుల తవ్వకాలు ప్రారంభించారు.

కాల్వపేరు	నీటి సామర్థ్యం (క్యూసెక్కుల్లో)	విడుదలవుతున్న నీరు (క్యూసెక్కుల్లో)
రైవస్	5,000	2005
బందరు	1,700	0602
కెఇబి	1500	0605
ఏలూరు	1,500	1156

మరమ్మతులు చేయాలి : గౌరిశెట్టి నాగేశ్వరరావు, ఎపి రైతు సంఘం కృష్ణాజిల్లా కార్యదర్శి

కాల్వల నిర్వహణ పనులు చేయడం లేదు. షట్టర్ల మరమ్మతులు చేయలేదు. వాటర్ రెగ్యులేషన్ లేకుండా పోతోంది. మెరక పొలాలకు నీరందడం లేదు. నీరంతా కిందకు వచ్చి పల్లపు పొలాలు ముంపునకు గురవుతున్నాయి. తూడు, గుర్రపు డెక్కతో కాల్వలు, డ్రెయిన్లు పూడిపోయాయి. ఈసమస్యతోనే గతేడాది రైతులు నష్టపోయారు. ఈ ఏడాదీ సమస్య అలాగే ఉంది. సమస్య పునరావృత్తం కాకుండా వెంటనే కాల్వలు, డ్రైన్లకు మరమ్మతులు చేయాలి.

నాలుగేళ్లుగా నష్టాలు : పడమట దుర్గారావు, రామకృష్ణాపురం, కోడూరు మండలం

దివి ఈస్టు కెనాల్ 15వ నంబర్ కాల్వ కింద 2 ఎకరాల పొలం ఉంది. నాలుగేళ్లుగా ఏటా మునిగిపోతోంది. డ్రయినేజీలు, ఔట్‌ఫాల్ స్లూయిజ్‌లకు మరమ్మతులు చేస్తామని అధికారులు చెబుతున్నారు. ఈఏడాది ఇంకా చేయలేదు. నాలుగేళ్లుగా పంట సాగు చేసి నష్టపోతున్నాం. ఈ ఏడాది ఏంచేయాలో పాలుపోవడం లేదు.

గతేడాది క్రాప్ హాలిడే ఇచ్చాం : పెద్ది రంగారావు, రైతు, రామకృష్ణాపురం, కోడూరు మండలం

17 నంబరు కాల్వ కింద మూడెకరాల భూమి ఉంది. ఏటా మునిగిపోతోంది. దీంతో అప్పులపాలయ్యా. వ్యవసాయంలో నష్టాలు వచ్చి పశు పోషణ, కూలి పనులు చేసుకుంటూ బతుకున్నాం. గత ఏడాది క్రాప్ హాలిడే ఇచ్చాం. ఈ ఏడాది డ్రయిన్లు బాగు చేయలేదు.

పులిచింతల నుంచి నీరు : ప్రసాదబాబు, ఇరిగేషన్ ఎస్ఇ , విజయవాడ

డెల్టాలో రైతుల అవసరాలకు అనుగుణంగా పులిచింతల ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేస్తున్నాం. ఇటీవల వర్షాలు కురవడంతో కాల్వలకు నీటి విడుదలను తగ్గించాం.

దళారీ వ్యవస్థ నిర్మూలనతో రైతులకు మేలు

శాఖ మండలి ఛైర్మన్ జన్ను రాఘవరావు, జిల్లా రైతు విభాగం అధ్యక్షులు ఎస్.నాగేశ్వరరావు, జిల్లా పట్టు పరిశ్రమ శాఖ అధికారి ఎన్.సత్యనారాయణ, వ్యవసాయ శాస్త్రవేత్త గిరిజారాణి, కత్తివెన్ను జెడ్పీటీసీ మైలా రత్న కుమారి, పెడన ఏఎంసీ ఛైర్మన్ నాగలక్ష్మి, కత్తివెన్ను మండలం ఎంపీడీవో జి పిచ్చిబాబు, పెడన తాహశిల్దారు మధుసూదనరావు, బంటుమిల్లి ఎంపీపీ వెలివెల చినబాబు, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్ జిల్లాలో 19,087 మందికి రూ.3.92 కోట్ల లబ్ధి : కలెక్టర్ ఎస్.డిల్లీరావు

ప్రజాశక్తి - విజయవాడ : ప్రకృతి వైపరీత్యాలు, చీడపీడలు, అననుకూల వాతావరణం వంటి ప్రతికూల పరిస్థితులతో పంట నష్టపోయిన రైతులకు ఉచిత పంటల బీమా ఆపన్న హస్తం లాంటిదని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. గత ఖరీఫ్‌లో పంట నష్టపోయిన రైతులకు వైఎస్సార్ ఉచిత పంటల బీమా పథకం ద్వారా రైతుల ఖాతాలకు డబ్బులు జమ చేసే ఎన్‌టిఆర్ జిల్లా స్థాయి కార్యక్రమాన్ని నగరంలోని జలవనరుల శాఖ ఆవరణంలోని రైతు శిక్షణ కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ఎస్ డిల్లీరావు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు, డిప్యూటీ మేయర్లు ఆవుతు శ్రీ శైలజరెడ్డి, బెల్లం దుర్గ, కార్పొరేష్ ఛైర్మన్లు టి. శ్రీకాంత్, మనోజ్ కోఠారి, వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ దామోదరరెడ్డి, సభ్యులు బ్రహ్మయ్య, నాగుల మీరా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 19,087 మంది రైతులకు 3.92 కోట్ల రూపాయలు పంటల బీమాలో మంజూరైన ఆర్థిక సహాయన్ని జమ చేసినట్లు చెప్పారు.

ఉమ్మడి పౌర స్మృతి ప్రయత్నాలు అభ్యంతరకరం

ప్రజా సంఘాల నేతలు, ప్రజాస్వామ్యవాదులు

ప్రజాశక్తి - విజయవాడ : స్వేచ్ఛా, సమానత్వం, సోదరభావాలను క్రూరంగా అణిచివేస్తున్న బిజెపి కేంద్ర ప్రభుత్వం ఉమ్మడి పౌరస్మృతిని తేవడానికి చేస్తున్న ప్రయత్నాలు అభ్యంతరకరమని పలువురు ప్రజాస్వామికవాదులు ప్రజాసంఘాల నేతలు, ఆలోచనాపరులు అన్నారు. ఈక్వాలిటీని సాధించకుండా యూనిఫార్మిటీని రుద్దడం రాజ్యాంగ ఆదర్శాలకు విరుద్ధం అన్నారు. భారత్ బచావో, ముస్లిం ఆలోచనాపరుల వేదిక, ముస్లిం అడ్వకేట్స్ అసోసియేషన్ తదితర సంస్థలు ఇక్కడి బాలోత్సవ్ భవన్‌లో శనివారం ఉమ్మడి పౌరస్మృతికి వ్యతిరేకంగా సభ నిర్వహించాయి. దేశంలో నిరుద్యోగం, అధిక ధరలు, ఆర్థిక మాంద్యాన్ని అదుపుచేయలేని ప్రభుత్వం ప్రజల దష్టిని మళ్ళించడానికి మతరాజకీయాలకు పాల్పడుతున్నదన్నారు. వివిధరాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో వరుస పరాజయాలను ఎదుర్కొంటున్న బిజెపి ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడి అసందర్భంగా ఉమ్మడి పౌరస్మృతిని ముందుకు తెస్తున్నదన్నారు. ఎన్నికలకు ముందు హిందూ–ముస్లిం విభజన అంశం ఒకదాన్ని ముందుకు తెచ్చి ప్రచారాస్త్రంగా మార్చడం బిజెపి సాంప్రదాయమని విమర్శించారు. ఎంతో వైవిధ్య పూరితమైన సాంస్కృతిక సాంప్రదాయాలున్న మన దేశంలో మత, కుల, తెగ సమూహాలన్నింటిని సంప్రదించి వాళ్ళ సూచనలు ఆమోదాల మేరకే ఉమ్మడి పౌరస్మతిని రూపొందించాలని సూచించారు. పైనుండి బలవంతంగా రుద్దితే ప్రజలు వ్యతిరేకిస్తారు అన్నారు. అయినా, ప్రస్తుత దశలో ఉమ్మడి పౌర స్మృతి అవసరమూకాదుబీ శ్రేయస్కరమూ కాదన్నారు. భారత రాజ్యాంగ ప్రవేశికను పఠించడంతో ఆరంభమయిన ఈ సభలో ప్రొఫెసర్ అంజిరెడ్డి, అడ్వకేట్ జవహర్ అలీ ముఖ్య అతిధులుగా పాల్గొని ప్రసంగించారు. సీనియర్ పాత్రికేయులు డానీ తొలుత కీలకపత్రాన్ని సమర్పించారు. కార్యక్రమానికి చిగురుపాటి భాస్కరరావు, డాక్టర్ అతావుర్ రహమాన్, అక్కినేని వనజ అధ్యక్షవర్గంగా వ్యవహరించారు. దుడ్డు ప్రభాకర్ సభికులకు ఆహ్వానం పలికారు. భారత్ బచావో, ముస్లిం ఆలోచనాపరుల వేదిక, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య, ముస్లిం అడ్వకేట్స్ అసోసియేషన్, ఒపిడిఆర్; సిఎల్‌సి, పిఒడబ్ల్యు, సిఎంఎస్, పిడిఎస్‌యు, పికెఎస్, ఐఎఫ్‌టియు, ఎపిసిఆర్, ఎఫ్‌డిసిఎ, సిఎఫ్ఎఫ్ ఆధ్వర్యాన ఈ కార్యక్రమం జరిగింది.

CHANGE OF NAME

I, KALTURI VAARJALA LAKSHMI (Old Name), Resident of D.No. 41-25-10, Byreddy Vari Street, Krishnalanka, Vijayawada-520013. My Name has been changed to **KALATHURI VAZAR LAKSHMI (New Name)** Hereafter my name is known as **KALATHURI VAZAR LAKSHMI.**

CHANGE OF NAME

I, KALTURI VAARJALA RAMBABU (Old Name), Resident of D.No. 41-25-10, Byreddy Vari Street, Krishnalanka, Vijayawada-520013. My Name has been changed to **KALATHURI VAZAR RAMBABU (New Name)** Hereafter my name is known as **KALATHURI VAZAR RAMBABU.**

మహారాజశ్రీ 4వ జూనియర్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ వారి కోర్టు, కాకినాడ

O.S. No. 651/2022

Between:

అడబాల సత్యనారాయణ, S/o. సత్తిరాజు, హిందు, వయస్సు 57 సం॥లు, ఎంప్లాయి, R/o. D.No. 2-256, సింహాద్రి నగర్, వలసపాకల, కాకినాడ రూరల్. **-వాది**

AND

బొంతు రమేష్‌బాబు అండ్ అదర్స్ **-ప్రతివాదులు**

D-2: బొంతు @ బొడ్డుపల్లి సత్య వసుంధర, W/o. పాండురంగారావు, హిందు, వయస్సు 50 సం॥లు, అడ్వకేట్, R/o. 60-9-4, 6వ లైన్, సిద్ధార్థ నగర్, విజయవాడ. **-2వ ప్రతివాది**

పై నెంబరు దావాలో 2వ ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 24-7-2023 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

కె.శ్రీనివాసరావు
బి.శ్రీనివాస్
అడ్వకేట్స్, కాకినాడ

కాకినాడ,
08-7-2023

మహారాజశ్రీ 4వ జూనియర్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ వారి కోర్టు, కాకినాడ

I.A. 1107/2022, O.S. 651/2022

Between:

అడబాల సత్యనారాయణ, S/o. సత్తిరాజు, హిందు, వయస్సు 57 సం॥లు, ఎంప్లాయి, R/o. D.No. 2-256, సింహాద్రి నగర్, వలసపాకల, కాకినాడ రూరల్. **-పిటీషనర్/వాది**

AND

బొంతు రమేష్‌బాబు అండ్ అదర్స్ **-రెస్పాండెంట్స్/ ప్రతివాదులు**

R-2: బొంతు @ బొడ్డుపల్లి సత్య వసుంధర, W/o. పాండురంగారావు, హిందు, వయస్సు 50 సం॥లు, అడ్వకేట్, R/o. 60-9-4, 6వ లైన్, సిద్ధార్థ నగర్, విజయవాడ. **-2వ రెస్పాండెంట్/ ప్రతివాది**

పై నెంబరు దావాలో 2వ రెస్పాండెంట్/ ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 24-7-2023 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

కె.శ్రీనివాసరావు
బి.శ్రీనివాస్
అడ్వకేట్స్, కాకినాడ

కాకినాడ,
08-7-2023

NAME CHANGE

I, *KARIMUNNISA BEGUM MOHAMMAD* (Old Name) D/o (Late) JABBAR KHAN PATHAN, R/o D.NO.3-67, RAITHUPETA DOWN, NANDIGAMA, NTR DISTRICT-521185 ANDHRA PRADESH have changed my name to *KARIMUNNISA MOHAMMAD*. Hereinafter my name is known as *KARIMUNNISA MOHAMMAD*

NAME CHANGE

NAJIMUDDIN MOHAMMAD (Old Name) S/o (Late) TASUDDAK HUSSAIN MOHAMMAD, R/o D.NO.3-67, RAITHU-PETA DOWN, NANDIGAMA, NTR DIS-TRICT-521185 ANDHRA PRADESH have changed my name to *NAJIMUDDIN PASHA MOHAMMAD*. Hereinafter my name is known as *NAJIMUDDIN PASHA MOHAMMAD*

పాస్ పోర్ట్ పోయినవి

వీరులుపాడు మండలం, అల్లూరు గ్రామానికి చెందిన కురు గుంట్ల పద్మావతి చెందిన పాస్పోర్టు పోయినది. జూలై నెల ఒకటో తేదీన అల్లూరు నుండి వీరులపాడు ఆటోలో వెళ్తుండగా పాస్పోర్టు పోయినది. పాస్పోర్ట్ ఐడి నెంబర్ V2745878 ఇండియా గల నెంబర్ గల పాస్పోర్టు పోయినది ఎవరికైనా దొరికినచో ఈ కింది ఫోన్ నెంబర్ కి తెలపగలరు.

9550401432

కూర గంట్ల పద్మావతి
w/o వెంకటరామిరెడ్డి
వీరులపాడు మండలం ఎన్టీఆర్ జిల్లా
అల్లూరు గ్రామం

INTHE COURT OF THE HON□BLE PRL. JUNIOR CIVIL JUDGE COURT GUDIVADA
O.S.No.410/2021

Between:
Jitta Lakshmi, W/o. J.T.V.Subba Rao, Hindu, aged about 50 years, R/o. Door No.9/256, Gowrisankarapuram, Gudivada, Krishna District. ...Plaintiff

And

1.Mareedu Bhagyalakshmi and 2 others ...Defendants

పై నెంబరు దావాలో Defendant No.3 అనగా Sogana Bhavya, D/o.Late Venkata Gopala Krishna Murthy, Hindu aged 26 years, R/o. Door No.4/39, Kakarlaveedhi, Gudivada, Krishna District, వారికి శ్రీ కోర్టు వారి ద్వారా పంపిన సమన్లు సెర్వ్ కానందున సమన్స్ సబ్‌స్టిట్యూట్ సర్వీస్ ద్వారా అమలు చేయుటకు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున పై నెంబరు దావాలోని Defendant No.3 ది.24-07-2023వ తేదీన ఉదయం 10-30 గంటలకు కోర్టువారి ఎదుట ప్రత్యక్షంగా గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనియెడల పై నెంబరు దావా పరోక్షముగా తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:24-07-2023

ఇట్లు
శ్రీ జి.యల్.యన్.వి.అప్పాజి,
బి.కామ్.,బి.యల్.
వాది తరపు న్యాయవాది,
గుడివాడ.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT GUDIWADA
O.S.No.364/2015

Between:
1.Yalamanchili Usha Rani
2.Yalamanchili Vibhavendra Chowdary
(No.2 being rep.by his GPA Holder Yalamanchili Usha Rani) ...Plaintiffs

And

1.Yalamanchili Gopal Krishna(Died)
2.Yalamanchili Sita Ratnamma
3.Yalamanchili Satya Sree
4.Yalamanchili Ramya Sree ...Defendants

Respondent/Defendant Nos.6&7

6.Dasari Sri Devi, W/o.Vijayakanth D/o.Yalamanchili Gopal Krishna, 1st Lane, Kurumaddali Village, Pamarru Mandal, Krishna District, Andhra Pradesh.
7.Valluri Sri Gowri, W/o.Yugandhar, D/o.Yalamanchili Gopal Krishna, 1st Lane, Kurumaddali Village, Pamarru Mandal, Krishna District, Andhra Pradesh.

The above suit stands posted for appearance of Defendants Nos.6 &7 and same is posted to 14-07-2023 if the Defendants Nos 6& 7 have any objection they should appear before the above said court or 14-07-2023 at 10-30 A.M family which Hon□ble Court will be passed Ex-parte Orders against them.

(BY COURT ORDER)

Vijayawada
Date:07-07-2023

PENUMALA RAMBABU,
Advocate-Notary,
D.No.23-39-42A, Laxmi Nagar,
Satyanarayana Puram,
Vijayawada-520001,
Cell:9248529999/9440532654.

IN THE COURT OF THE XVI ADDL. DISTRICT JUDGE AT NANDIGAMA
E.P NO. 128 OF 2021
IN
ARBITRATION CASE NO.257 OF2015

Between
M/s Shriram City Union Finance Limited, MADHIRA Branch,
Rep by its GPA Holder ...DHR

And

BANDARU NAGESWAR RAO & ANOTHER ...JDRS

To
The judgement Debtor No.1) BANDARU NAGESWAR RAO, S/O : RAMACHAN-DRA RAO, AGE : 50 YRS, OCC : SRI VENKATESWARA MEDICAL & GENERAL STORES, T.B.ROAD, NANDIGAMA, KRISHNA, R/O: H.NO:1-202, MAIN ROAD AMBARUPETA, NANDIGAMA (V&M), KRISHNA (D)

The above EP, Decree holder in ARB No.257/2015 has applied for the sale of schedule property you are here by informed that on 24.7.2023 has been fixed for setting the terms of the proclamation of sale.

SCHEDULE OF THE IMMOVABLE PROPERTY TO BE ATTACHED

RCC BUILDING WITH HOUSE SITE TO AN EXTENT OF AC.0-09 CENTS i.e., 435.6 SQ.YARDS IN REVENUE SY.NO 65/1A, SITUATED AT AMBARUPETA VIL-LAGE, NANDIGAMA MANDAL OF KRISH-NA DISTRICT, IS BOUNDED BY :

Bounded as under :
East: LAND OF KALETI SUBBARAO
West:LAND OF MANNEM VIJAYA KUMAR
North: BAZAR.
South: LAND OF ILAPATI NAGAIAH

T.V.V.SANGAMESWARA SARMA
ADVOCATE, NANDIGAMA

గంజాయి, సారా కేంద్రాలపై దాడులు

గన్నవరంలో

ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని చల్లపల్లి అవనిగడ్డ మండలాల్లో అక్రమంగా గంజాయి తరలిస్తున్న ఐదుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి వారి నుండి మూడు కేజీల వరకు గంజాయి స్వాధీనం చేసుకున్నామని ఇన్‌ఛార్జి డిఎస్‌పి వై.మాధవరెడ్డి తెలిపారు. శనివారం అవనిగడ్డ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అవనిగడ్డ సబ్ డివిజన్ పరిధిలో గంజాయి రవాణా చేస్తున్న గుంటూరు జిల్లా తెనాలి నాజర్ పేటకు చెందిన చిత్తూరు ప్రవీణ్, బాపట్ల జిల్లా రేపల్లె గ్రామానికి చెందిన డొక్కు పోతురాజులను అదుపులోకి తీసుకున్నామని చెప్పారు. వారిని విచారించగా వారి వద్ద1,6 కేజీలు గంజాయిని స్వాధీనం చేసుకోక చల్లపల్లి మండల పరిధిలో మరో ముగ్గురు వ్యక్తులు చల్లపల్లి గ్రామానికి చెందిన చిలక అజయ్, చల్లపల్లి మండల వక్కలగడ్డ గ్రామానికి చెందిన కొల్లూరి సాగర్, చల్లపల్లి గ్రామానికి చెందిన కనుమూరి పవన్ బాబులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి1.2 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. కేసులు నమోదు చేసినట్లు డి.ఎస్.పి చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంతమంది యువకులు కష్టపడకుండా తక్కువ సమయంలో డబ్బులు సంపాదించాలనే ఆలోచనతో ఒరిస్సా, ఛత్తీస్‌ఘఢ్ పరిసర ప్రాంతాల నుండి గంజాయిని తీసుకొచ్చి ఇక్కడి విద్యార్థులు, యువకులకు అలవాటు చేస్తున్నారన్నారు. గంజాయి నిర్మూలనకు పోలీసులు ఎప్పటికప్పుడు బస్టాండ్ కొరియర్ షాపుల్లో తనిఖీలు నిర్వహించటం పాటు పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన సదస్సులు కూడా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టారు. సిఐ జి శ్రీనివాస్, అవనిగడ్డ ఎస్ఐ జి రమేష్ బాబు, చల్లపల్లి ఎస్ఐ చిన్నబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

నాటుసారా స్థావరంపై పోలీసుల దాడి

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

కృష్ణాజిల్లా ఎస్పీ పి.జాషువా ఆదేశాల మేరకు బందరు డిఎస్పీ వై. మాధవ రెడ్డి పర్యవేక్షణలో సి ఐ రవి కుమార్ ఆధ్వర్యంలో ఎస్ ఐ కె చాణక్య శనివారం తన సిబ్బందితో కలిసి బందరు తాలుకా పరిధి కొత్త రెడ్డిపాలెంలో సారా తయారీ స్థావరంపై దాడి చేశారు. 3500 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి, 15 లీటర్ల సారా ను, సారా తయారీకి వాడే పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. ఒకరిని అదుపులోనికి తీసుకున్నారు. జిల్లా ఎస్పీ పి.జాషువా ఆదేశాను సారం సారా తయారీ, అమ్మకాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని, సారా తయారు చేసినా, అమ్మకాలు ఎవరు చేపట్టినా అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ కె.చాణక్య హెచ్చరించారు.

గుడివాడలో 20 మంది అరెస్ట్

గుడివాడ : గుడివాడ సబ్ డివిజన్ పరిధిలో గంజాయి విక్రయాలపై పోలీసుల స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా నిర్వహించిన దాడుల్లో డివిజన్ పరిధిలో పెద్ద ఎత్తున గంజాయిని స్వాధీనం చేసుకొని 20 మందిని అరెస్టు చేసినట్లు డీఎస్పీ పి.శ్రీకాంత్ తెలిపారు. శనివారం స్థానిక 2టౌన్ పోలీసు స్టేషనులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గుడివాడ డివిజన్ పరిధిలోని 6 పోలీస్ స్టేషన్ల పరిధిలో నిర్వహించిన దాడుల్లో 20 మంది అరెస్ట్ చేసి 1 బైక్, 16.750 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ నెల అంతా గంజాయి నివారణ డ్రైవ్ నిర్వహిస్తున్నామని, గంజాయి విక్రయాలపై తమకు సమాచారం అందిస్తే చర్యలు చేపడతామన్నారు. స్మగ్లర్లను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన సిబ్బందికి 2టౌన్ సిఐ తులసీదర్‌తో కలిసి డీఎస్పీ శ్రీకాంత్ రివార్డులు అందజేశారు.

17 మంది అరెస్టు : డిఎస్‌పి

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం డివిజన్ పరిధిలో గంజాయి తరలిస్తున్న 17 మందిని అరెస్టు చేసినట్లు గన్నవరం డిఎస్‌పి జయ సూర్య తెలిపారు. శనివారం తన కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. గన్నవరం డివిజన్ పరిధిలో 2023లో ఇప్పటి వరకు గంజాయి పట్టివేతలో 17 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 27 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారన్నారు. పెనమలూరు మండలం కానూరు 100 అడుగుల రోడ్డులో ఆరు కేజీల గంజాయి, ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. గన్నవరం మండలం కేసరపల్లి ఏలూరు కెనాల్ వద్ద ఒక కేజీ గంజాయి, రూ.1000 నగదు ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నామన్నారు. మరో ఇద్దరు వ్యక్తులు పరారీలో ఉన్నారన్నారు. వారికోసం ప్రత్యేకంగా బృందాలు ఏర్పాటు గాలింపు చర్యలు చేశామన్నారు. పారిపోయిన వ్యక్తులు పెనమాలూరు, ఉయ్యూరు, తోట్లవల్లూరు గ్రామానికి చెందిన వ్యక్తులుగా గుర్తించామన్నారు. వీరు గంజాయి తీసుకొచ్చి సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. గన్నవరం మండలం చిన్న అవుటపల్లి పిన్నమనేని ఆసుపత్రి సమీపంలో గంజాయి అక్రమంగా రవాణా సమాచారంతో ముగ్గురిని అదుపులోకి తీసుకున్నామన్నారు. ముగ్గురిని అదుపులోకి తీసుకున్నామన్నారు. వారి వద్ద నుంచి రెండు బైక్‌లను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. సుమారు 6 కేజీల గంజాయి (రూ.60 వేలు), 3 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని డిఎస్‌పి తెలిపారు. హనుమాన్ జంక్షన్‌లో 3 వ్యక్తులు రెండు బైక్‌లను స్వాధీనం చేసుకున్నామన్నారు. వారి వద్ద నుండి 6 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నామన్నారు. కంకిపాడు పరిధిలోని పునాదిపాడులో చైతన్య కాలేజ్ పక్కన ఖాళీ ప్రదేశంలో ముగ్గురు వ్యక్తులను పట్టుకొనే సమయం లో ఒక వ్యక్తి పారిపోయాడని చెప్పారు. ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామన్నారు. వారి వద్ద నుండి 6 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో గన్నవరం సిఐ పి.కనకారావు, జంక్షన్ సిఐ నరసింహమూర్తి పాల్గొన్నారు.

ఇద్దరు గంజాయి విక్రేతల అరెస్ట్

ప్రజాశక్తి – మొవ్వ

కూచిపూడి పోలీస్ స్టేషను పరిధిలో ఇద్దరు గంజాయి విక్రేతలను ఎస్ ఐ డి.సందీప్ తమ సిబ్బందితో కలిసి అదుపులోకి తీసుకున్నారు. కృష్ణాజిల్లా ఎస్పీ పి.జాషువా ఆదేశాల మేరకు గుడివాడ డిఎస్పీ పి.శ్రీకాంత్ పర్యవేక్షణలో పామర్రు సిఐ ఎస్.వెంకటనారాయణ ఆధ్వర్యంలో కూచిపూడి ఎస్ఐ డి.సందీప్ తమ సిబ్బందితో కలిసి కూచిపూడి పోలీస్ స్టేషన్ పరిధి గ్రామాల్లోని యువతకు గంజాయి విక్రయిస్తున్న మొవ్వ గ్రామానికి చెందిన పర్లపల్లి లోకేష్, అయ్యంకి గ్రామానికి చెందిన సూర్ల భాను ప్రకాష్‌లను అరెస్ట్‌చేశారు. వారి వద్ద నుండి రెండు కేజీల గంజాయిని రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. మైలవరం ప్రాంతానికి చెందిన ఒక వ్యక్తి వద్ద నుండి తెచ్చి నిందితులు విక్రయిస్తున్నారని పోలీసులు తెలిపారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు రూ.20 వేలు ఉంటుందన్నారు.

మచిలీపట్నంలో రూరల్‌లో

11న హెటిరో ఫార్మాలో ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

కృష్ణా యూనివర్సిటీలో హెటిరో ఫార్మా కంపెనీలో ఉద్యోగాల కోసం ఈనెల 11న ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ డి.రామశేఖరరెడ్డి తెలిపారు. ఎంఎస్‌సి ఆర్గానిక్ కెమిస్ట్రీ, ఎనలైటికల్ కెమిస్ట్రీ, ఇన్ ఆర్గానిక్ కెమిస్ట్రీ, ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ, ఇండస్ట్రియల్ కెమిస్ట్రీ, ఇన్‌స్ట్రుమెంటల్ కెమిస్ట్రీ చదివిన అభ్యర్థులు క్యూ. ఏ, క్యూ. సీ, ఆర్ అండ్ డి విభాగాల్లో జూనియర్ ఆఫీసర్, బిఎస్‌సి, బికామ్, బిఎ అభ్యర్థులు ప్రొడక్షన్‌లో జూనియర్ కెమిస్ట్ ఉద్యోగాలకు అర్హులని పేర్కొన్నారు. ఐటిఐ ఫిట్టర్, డిప్లొమా మెకానికల్ అభ్యర్థులు జూనియర్ టెక్నిషియన్ ఉద్యోగాలకు అర్హులని తెలిపారు. ఒరిజినల్ సర్టిఫికెట్లు, పాస్ పోర్ట్ ఫొటోలతో ఈనెల 11న ఉదయం 9 గంటలకు కృష్ణా యూనివర్సిటీ ప్రాంగణంలో జరిగే ఇంటర్వ్యూలకు హాజరవ్వాలని డాక్టర్ రామశేఖర రెడ్డి తెలిపారు.

కలవపాములలో కంటి వైద్యశిబిరం

ప్రజాశక్తి-ఉయ్యూరు

కలవపాములలో వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన నేత్ర వైద్య శిబిరాన్ని డీఎంహెచ్ ఓ గీతాబాయ్ శనివారం పరిశీలించారు. ఈసందర్భంగా 229 మంది వృద్ధులకు నేత్రపరీక్షలు నిర్వహించగా అందులో 12 మందికి శస్త్రచికిత్స

పరిశీలిస్తున్న గీతాబాయి

అవసరమవుతుందని, 21 మందికి కళ్లజోళ్లు అవసరంకాగా 18 మందికి అవసరమైన మందులు అందజేసినట్లు తెలిపారు. అనంతరం సబ్‌సెంటరును తనిఖీచేసి గర్భిణీ స్త్రీల నమోదు చేయాలని, తల్లిబిడ్డల నమోదు, వ్యాధి నిరోధక టీకాలు వేయాలని సిబ్బందిని ఆదేశించారు. కుష్టువ్యాధి నిర్ధారణ ప్రచారం, సర్వేలు, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

బోళ్లపాడు వీఆర్వో ఇంక్రిమెంట్ కట్

ప్రజాశక్తి-ఉయ్యూరు

బోళ్లపాడు వీఆర్వో చొప్పన గోపాలకృష్ణ ఇంక్రిమెంట్ కట్ చేస్తూ జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ఉత్తర్వులు జారీచేసినట్లు సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాసగౌడ్ తెలిపారు. తోట్లవల్లూరు మండలం యాకమూరు గ్రామ వీఆర్వోగా గతంలో పనిచేసినప్పుడు విజయవాడ ఆర్డీవో, తోట్లవల్లూరు తహశీల్దార్ సంతకాలు ఫోర్జరీ చేసి పట్టాదారు పాసుపుస్తకాలు జారీచేసిన గోపాలకృష్ణపై 2018లో అప్పటి జిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతం తోట్లవల్లూరు పోలీస్ స్టేషన్లో క్రిమినల్ కేసు నమోదు చేయించారు. దీనికి సంబంధించి విచారణ చేసిన ఎస్సీ కార్పోరేషన్ ఈడీ బి.చంద్రబీల వీఆర్వో గోపాలకృష్ణ ఉన్నతాధికారుల సంతకాలు ఫోర్జరీ చేసినట్లు 22-9-2022 కలెక్టర్‌కు నివేదిక సమర్పించారు. దీనిపై చర్యలు తీసుకోపోవడంపై రాష్ట్ర లోకాయుక్తకు మార్చి 28న తాను చేసిన ఫిర్యాదు మేర విచారణ అనంతరం గోపాలకృష్ణపై తీసుకున్న చర్యల గురించి కలెక్టర్‌ను లోకాయుక్త నివేదిక కోరిందని తెలిపారు. ఆమేర జిల్లా వీఆర్వో ఇంక్రిమెంట్ కట్‌చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీచేసినట్లు శ్రీనివాస గౌడ్ తెలిపారు.

చంద్రయాన్- 3 వీక్షణకు ప్రత్యేక బస్సు సర్వీసు

ప్రజాశక్తి-గన్నవరం

ఈ నెల 14న శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష పరిశోధన కేంద్రం నుండి ప్రయోగించనున్న చంద్రయాన్-3ని ప్రత్యేకంగా వీక్షించడానికి గన్నవరం డిపో నుండి 13న రాత్రి 10 గంటలకు సూపర్ లగ్జరీ బస్సు ఏర్పాటుచేశామని డిపో మేనేజర్ శివాజీ తెలిపారు. ఈ బస్సు 14న ఉదయం నేలపట్టు పక్షుల సందర్శన కేంద్రం, పులికాట్ సరస్సు చూసి మధ్యాహ్నం 2.00 గంటలకు జరిగే చంద్రయాన్ ప్రయోగం చూసి 15న ఉదయం ఐదుగంటలకు గన్నవరం చేరుకుంటుందని పేర్కొన్నారు. ఆసక్తి గల విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా కోరారు. ఛార్జి : రూ.1600, 2 ఫ్లస్ 2 పుష్ బ్యాక్ సీట్లు గల సూపర్ లగ్జరీ బస్సు ఏర్పాటుచేశామని తెలిపారు. వివరాలకు చరవాణి : 8790996090, 7382905633లో సంప్రదించాలని కోరారు.

శ్యామ్ కిషోర్ ఆర్థిక సాయం

ప్రజాశక్తి-అవనిగడ్డ

మండల పరిధిలోని వేకనూరు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీనివాస కళ్యాణ మండపంలో వంటశాల నిర్మాణానికి శ్రీరామ వెల్ఫేర్ సొసైటీ నిర్వాహకులు తోట

ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న శ్యామ్‌కిశోర్

శ్యామ్ కిషోర్ నాయుడు తన తండ్రి తోట చక్రపాణి జ్ఞాపకార్థం రూ.11 వేలు విరాళం అందజేశారు. శనివారం శ్యామ్ కిషోర్ నాయుడు వేకనూరు వెళ్లి నిర్మాణ కమిటీ సభ్యులు దివి శ్రీకృష్ణమాచార్యులుకు ఈ నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో బోగాది చంద్రశేఖర్, రేమాల శ్రీనివాసరావు, బచ్చు శ్రీనివాసరావు, తుంగల సురేష్, రావాంజనేయులు, గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు

ఉద్యోగులకు కనీస వేతనాలు చెల్లించాలి

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సంఘ నాయకులు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

ఎన్ హెచ్ ఎం, ఉద్యోగులకు కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఉద్యమ కార్యాచరణ అమలులో భాగంగా శనివారం ఎన్ హెచ్ ఎం, ఉద్యోగుల సంఘం నాయకులు స్థానిక నారాయణపురం లో ని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘ జిల్లా అధ్యక్షులు చిట్టూరి ప్రవీణ్ మాట్లాడుతూ ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజా సంకల్పయాత్రలో న్యాయం చేస్తామని హామీ ఇచ్చినా నేడు అమలు చేయటం లేదన్నారు.

నిజానికి ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు రాష్ట్రప్రభుత్వం 40 శాతం, కేంద్రప్రభుత్వం 60 శాతం నిధులతో నడుస్తున్నప్పుడు రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులు కారు అని ఎలా చెబుతున్నారని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఒకే అర్హత, పోస్టు, ఒకే ఉద్యోగం అయినప్పుడు ఒకే వేతనం ఎందుకు అమలు చేయటం లేదో చెప్పాలన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు వినాదో చెప్పిందని గుర్తుచేశారు. కానీ ప్రభుత్వాలు పట్టించుకోవటం లేదన్నారు. పెరిగిన నిత్యావసర ధరలు, చాలీ చాలని జీతాలతో ఉద్యోగులు చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రారంభ తేదీ నుండి కనీస వేతనాలు ఇవ్వాలని చేశారు. డిమాండ్ల సాధన కోసం సోమవారం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు 22 వేలమందితో జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమం చేపట్టామన్నారు. అప్పటికీ తమ సమస్యలు పరిష్కరించకపోతే ఆగస్ట్ ఒకటో తేదీ నుంచి నిరవధిక సమ్మె చేపట్టడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు రమేష్, శివనాగరాజు, రఘు, వలి, కనకారావు పాల్గొన్నారు.

సిపిఎస్ రద్దు చేయాలని ధర్నా

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : జీపీఎస్ వల్ల ఎలాంటి ఉపయోగం లేదని పాత పెన్షన్ విధాననే అమలు చేయాలని సీపీఎస్ ఉద్యోగ సంఘం అసోసియేషన్ అధ్యక్షులు కోట్ల రాజేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీపీఎస్ విధివిధానాలు రాకుండా బాగుందనే సర్టిఫికేట్ ఎలా ఇచ్చారని ఉద్యోగ సంఘులా నాయకులను ప్రశ్నించారు. సీపీఎస్ వల్ల నష్టపోయే తమతో ప్రభుత్వం ఎందుకు చర్చలు చేయడం లేదని నిలదీశారు. సీపీఎస్‌ను రద్దు చేయాలంటూ ఏపీసీపీఎస్ ఉద్యోగులు అలంకార్ ధర్నా చౌక్ వద్ద ధర్నా చేపట్టారు. సీపీఎస్ రద్దు... జీపీఎస్ వద్దు.. ఓపీఎస్ ముద్దు.. అంటూ ప్లకార్డులతో నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీపీఎస్ ఉద్యోగ సంఘం నాయకులు మాట్లాడుతూ సీపీయస్ నే చిన్న మార్పు చేసి జీపీఎస్ అన్నారని.. జీపీఎస్ వల్ల తమకు ఎటువంటి ఉపయోగం లేదని తెలిపారు. జేఏసీ నాయకులు ఏవిధంగా అంగీకరించారో అర్థం కావడం లేదని తెలిపారు. విధివిధానాలు రాకుండా బాగుందనే సర్టిఫికేట్ ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. సీపీఎస్ వల్ల నష్టపోయే తమతో ప్రభుత్వం ఎందుకు చర్చలు చేయడం లేదని ఎపిసిపిఎస్ఇఎ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సిఎం దాస్ నిలదీశారు. ఇతర రాష్ట్రాల్లో సీపీఎస్ రద్దు చేసినప్పుడు ఇక్కడ ఎందుకు సాధ్యం కాదని అడిగారు. సీపీఎస్ రద్దు చేసి, ఓపీఎస్ విధానాన్ని అమలు చేయాలని సెక్రటేరియట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు నాపా ప్రసాద్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులుగా సర్వీసు చేసి చివరిలో గంజినీళ్ళ తాగమని తమకు చెబుతున్నారని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి మాట నిల బెట్టుకోకుంటే వచ్చే ఎన్నికలలో తప్పకుండా ఓడిస్తామని ఏపీసీపీఎస్ ఉద్యోగులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొట్ల రాజేష్, నాపా ప్రసాద్ హదయ రాజు, ఎన్జీవో నాయకులు సాగర్ మాజీ ఎంఎల్‌సి కత్తి నరసింహారెడ్డి, సాయి శ్రీనివాస్, సుధీర్ బాబు, యుటిఎఫ్ సుందరయ్య, లెనిన్ ఎపిసిపిఎస్ఇఎ రాష్ట్ర, జిల్లా నాయకులు %జవీ% దాస్, కె. రాం ప్రసాద్, హుస్సేన్, మాగంటి శ్రీనివాసరావు, సిహెచ్. నరసింహ రావు, బివి మల్లికార్జున రావు, పి. సత్యనారాయణ, ఫణి, రఫీ కె. నాంచారయ్య, కె. శివరామప్రసాద్, శీను, రాంబాబు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

మాట్లాడుతున్న ఉద్యోగ సంఘం అసోసియేషన్ నాయకులు

సృజనాత్మకతతో కూడిన విద్య అవసరం

ప్రజాశక్తి - తిరువూరు : సాంకేతికరంగంలో అతి వేగంగా మార్పులు జారుతున్న పోటీ ప్రపంచంలో ఎంబిఎ విద్యా ర్థులు చాలా కీలకపాత్ర పోషిస్తున్నారని తిరువూరు శ్రీవాహిని ఇంజినీరింగ్ కళాశాల చైర్మ న్ పసుమర్తి వెంకటేశ్వరరావు అన్నారు. కళాశాలలో ద్వితీయ, ప్రథమ సంవత్సరం చదువుతున్న ఎంబిఎ విద్యార్థినీ, విద్యార్థులు శనివారం 2023 యూనిట్ ఫీస్త కార్య క్రమాన్ని నిర్వహించారు. కళాశాల కరెస్పాండెంట్ పోట్రు నాగేశ్వరరావు మాట్లాడుతూ ఒక పరిశ్రమ లేక సంస్థ యొక్క అభివద్ధి పథంలో నడవటానికి సజనా త్మకతతో కూడిన విద్య చాలా ముఖ్యమన్నారు. ఈకా ర్యక్రమంలో కార్యదర్శి ఊటుకూరు సుబ్ర హ్మణ్యం, ఎంబిఎ విభాగాధిపతి డాక్టర్ మ ద్దాల పాపారావు, వివిధ విభాగాధిపతులు పాల్గన్నారు. అనం తరం విద్యార్థినీ విద్యార్థు లు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమా లు ఆహుతులను ఆకట్టుకున్నాయి.

మాగంటి కుటుంబ సభ్యులతో మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

రాష్ట్రంలో అరాచకపాలన : టిడిపి

ప్రజాశక్తి-కంచికచర్ల : రాష్ట్రంలో వైసిపి అరాచక, దోపిడీ పాలనను సాగనంపేందుకు రాజకీయాలకతీతంగా ప్రజలు నడుం బిగించాలని నందిగామ మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. ఇటీవల వైసిపి కి రాజీనామా చేసిన నక్కలంపేటకు చెందిన మాగంటి వెంకట రామారావు (అబ్బాయి), సొసైటీ మాజీ అధ్యక్షుడు నెమలిపురి అమ్మారావు (గాంధీ) ఇతర కీలక నేతలతో శనివారం మాగంటి అబ్బాయి ఇంట్లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారిని ఆమె టిడిపి లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దోపిడీ కి అడ్డూ , అదుపూ లేకుండా పోయిందన్నారు. నందిగామ నియోజకవర్గంలో ప్రస్తుత ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లు కష్ణానది లో ఇసుకతో పాటు, కొండలను, గుట్టలను దోచుకున్నారని ఆరోపించారు.. సొంత పార్టీ కి చెందిన స్థానిక ప్రజాప్రతినిధులు కు ఎలాంటి అధికారాలు ఇవ్వకుండా వారి చెప్పుచేతల్లో కి తీసుకుని వ్యవస్థను భ్రష్టు పట్టించారని ఆరోపించారు. దీనిని అరికట్టేందుకు రాజకీయాలు పక్కనబెట్టి ప్రతి ఒక్కరూ రానున్న ఎన్నికల్లో టిడిపి ని ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు కోగంటి బాబు, మాజీ సర్పంచ్ తంగిరాల పద్మావతి, నాయకులు మాగంటి పుల్లారావు, సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు. సౌమ్య ఆహ్వానానికి మాగంటి అబ్బాయి, నెమలిపురి అమ్మారావు సానుకూలంగా స్పందించారు.

ఉదయభానును కలసిన సిఆర్‌పిలు

ప్రజాశక్తి-మైలవరం : జిల్లా సీఆర్పీల సంఘం నాయకులు జగ్గయ్యపేట శాసన సభ్యులు సామినేని ఉదయభానును కలిశారు. శనివారం ఎమ్మెల్యే ఉదయ భాను ను కలసి తాము ఎదుర్కొంటున్న సమస్యలను వివరించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీల సంఘం జిల్లా అధ్యక్షుడు బి.గోపాలరావు, ఏపీ సి ఆర్ పి యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వై.రవి, కార్యదర్శి జే. గోపాల్,ఎన్టీఆర్ జిల్లా కోశాధికారి రాంప్రసాద్, పుష్పాలత, వత్సవాయి, పెనుగంచిప్రోలు మండల సీఆర్పీలు పాల్గొన్నారు.

హెల్మెట్ ధరించాలని అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి- కంచికచర్ల : ప్రాణం కంటే విలువైనది మరేది లేదని ప్రమాదాలకు గురై అవగాహన లోపంతో నిర్లక్ష్యంతో ఎంతో విలువైన జీవితాన్ని కోల్పోవద్దని నందిగామ ఏసిపి జనార్దన్ నాయుడు అన్నారు. సెల్‌ఫోన్‌కు గార్డుఎంత ముఖ్యమో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వాహనదారులకు హెల్మెట్ కూడా అంతే ముఖ్యమని ప్రతి ఒక్కరు గుర్తుపెట్టుకోవాలని ఆయన కోరారు. హెల్మెట్లపై అవగాహన కల్పిస్తూ శనివారం నందిగామ రూరల్ పరిధిలోని పోలీసులు గ్రామస్తులతో కలసి కంచికచర్ల పట్టణంలో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని చెరువు కట్ట వద్ద నుండి పట్టణ శివారు వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డ్ వరకు ఈ ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా ఎసిపి మాట్లాడుతూ రహదారి భద్రతపై అందరూ అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ ఐవి నాగేంద్రకుమార్, కంచికచర్ల ఎస్సై పి సత్య వెంకట సుబ్రహ్మణ్యం సిహెచ్ సత్యనారాయణ హైమావతి వీరులపాడు ఎస్సై జి, మహా లక్ష్మణుడు చందర్లపాడు ఎస్సై జి,రామకష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-వత్సవాయి : మండలంలోని లింగాల గ్రామంలో ఉన్న అంగన్వాడి కేంద్రంలో ఆయా పోస్ట్ కు ఎస్సీ మహిళా నుంచి దరఖాస్తు కోరుతున్నట్లు చిల్లకల్లు సిడిపిఓ లక్ష్మీ భార్గవి తెలిపారు. అదేవిధంగా జగ్గయ్య పేట మండలంలో తక్కెళ్ళపాడు కేంద్రానికి కార్యకర్త (ఒసి), అన్నవరంకు సహాయకులుగా (ఎస్సీ), బోదవాడకు కేంద్రానికి బిసి(డి) జగ్గయ్యపేట పట్టణంలో 20వ వార్డు (ఓసి)కి కేటాయించినట్లు తెలిపారు. పూర్తి వివరాల కోసం సిడిపిఓ కార్యాల యంలో సంప్రదించాలని తెలిపారు.

పోలవరం నిర్వాసితుల సమస్యలను ఎజెండాగా మార్చిన

సిపిఎం మహాపాదయాత్ర

అద్భుతం... మహా అద్భుతం... స్వాతంత్ర్యం అనంతరం జరిగిన పలు పాదయాత్రలు, పోరాటాల్లో ఇదొక చెప్పుకోదగిన మహాపాదయాత్ర. పోలవరం నిర్వాసితులకు పరిహారం ఇవ్వాలని, వారిని అన్ని విధాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని కోరుతూ పోరుకేక పేరుతో గత నెల 20 నుంచి ఈ నెల 4 వరకు 15 రోజుల పాటు నాలుగు జిల్లాలు 15 మండలాలు 236 గ్రామాలను కలుపుతూ 400 కిలోమీటర్లు సిపిఎం ఆధ్వర్యంలో జరిగిన మహా పాదయాత్ర ఉద్యమం అనేక అనుభవాలు... అనుభూతులు కల్పించింది. ఐదు కోట్ల ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సాగు, తాగు నీటి అవసరాలకే గాక పరిశ్రమలకు అవసరమైన నీటి సదుపాయం కోసం బహుళార్ధక ప్రాజెక్టు అయిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం సర్వం కోల్పోయి, త్యాగం చేసిన గిరిజన నిర్వాసితులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకుండా, గోదావరి వరదల్లో ముంచుతున్న నేపథ్యంలో...గిరిజనులకు అండగా నిలిచి సిపిఎం మహాపాదయాత్ర నిర్వహించింది. దీంతో ప్రభుత్వం ఎట్టకేలకు పాదయాత్ర రథసారథులను చర్చలకు పిలిచి నిర్వసితుల సమస్యలను సావధానంగా వినడమే గాక, ఈ నెల 12 తరువాత రాజమండ్రిలో పోలవరం ప్రాజెక్టు ప్రత్యేకాధికారి (ఐఎఎస్ స్థాయి)తో ప్రత్యేక సమావేశం నిర్వహించి, వారి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని ప్రకటించే పరిస్థితికి ప్రభుత్వం వచ్చిందంటే గిరిజన నిర్వాసితులను కార్యోన్ముఖులను చేసి, నడిపిన సిపిఎంకు ఆ ఘనత దక్కుతుందని ఆయా పార్టీల వెనుకాల ఉన్న శ్రేణులు సైతం ఒప్పుకోక తప్పడం లేదు. గిరిజన నిర్వాసితుల సమస్యలపై ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకోవాలని సిపిఎం ఇచ్చిన పిలుపునందుకొని 12 ఏళ్ల బాలిక దగ్గర నుంచి 70 ఏళ్ల వృద్ధురాలు వరకు ఈ పాదయాత్రలో నడిచారు. పాదయాత్ర నిర్వహించిన 500 మందిలో 120 మందికి పైగా మహిళలు ఉన్నారు. అంతర్జాతీయ న్యాయ సూత్రాలకనుగుణంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వందలాది ముంపు గ్రామాల గిరిజన ప్రజలకు 2013 చట్టం ప్రకారం పరిహారం ప్రకటించాలని గిరిజనులు పోరుకేక వేశారు. వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఎక్కడా వెనుకంజ వేయకుండా గిరిజన మహిళలు చూపిన తెగువ, సాగించిన మహత్తర పాదయాత్ర చరిత్రలో నిలిచిపోక తప్పదు. కూడు, గూడు, గుడ్డ ... సర్వం కోల్పోయిన పోలవరం నిర్వాసితులను కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని అధికార వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు పట్టించుకోకుండా తీవ్ర నమ్మక ద్రోహం చేసిన నేపథ్యంలో... గిరిజనులను వెన్నుతట్టి, వారికి అండగా నిలబడి మాకోసం ఉద్యమాన్ని నడుపుతున్నారని పాదయాత్ర సందర్భంగా గిరిజన గ్రామమైన కోరుటూరు గ్రామంలో వైసిపి, టిడిపికి చెందిన కుటుంబాలు ప్రతి ఇంటింటికీ రూ. వంద చందాలు వేసుకొని పాదయాత్ర బృందానికి భోజనాలు ఏర్పాటు చేసి, ఆదరించి, గ్రామ పొలిమేర దాటేంత వరకు పాదయాత్ర వెన్నంటి నిలిచారు. పోలవరం ప్రాజెక్టు పరిధిలోని 8 మండలాలు, 356 గ్రామాల్లో లక్షా మూడు వేల కుటుంబాలు సర్వం త్యాగం చేసిన వారికి ప్రభుత్వాలు ఎంత ఇచ్చినా తక్కువే అని రాజకీయాలకతీతంగా గ్రామాల్లో ప్రజల నుంచి వ్యక్తం అయింది. ఈ పాదయాత్రకు సారథ్యం వహించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు స్థాయి నుంచి కింద స్థాయికార్యకర్త వరకు అందరూ కూడా కటిక నేలపై పడ్డుకోక తప్పలేదు. 40 నుంచి 50 డిగ్రీల ఎండల్లో సైతం పాదయాత్ర బృందం ఎక్కడా వెనుకంజ వేయకుండా బాలికలు, మహిళలు సైతం ముందుకు సాగి పోరాట పటిమను నిరూపించారు. అంతర్జాతీయ ప్రమాణాలను సైతం ఉల్లంఘించి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం నిర్వాసితులను పూర్తిగా విస్మరించి,ప్రాజెక్టు నిర్మాణానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నాయని, దీనిని ఎంతమాత్రం ఉపేక్షించేది లేదని, ప్రభుత్వాలు దిగిరాకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని మహాపాదయాత్ర సందర్భంగా విజయవాడలో ఈ నెల 4న నిర్వహించిన పెద్ద బహిరంగ సభలో సిపిఎం, సిపిఐ పార్టీలతో పాటు ఆయా రాజకీయపక్షాలు స్పష్టం చేశాయి. నిర్వాసితుల సమస్యల పట్ల ప్రభుత్వం నుంచి వచ్చే స్పందనను బట్టి తదుపరి కార్యాచరణ ఉంటుందని గిరిజన నిర్వాసితులు, సిపిఎం, ఇతర రాజకీయపక్షాలు సభావేధిక సాక్షిగా స్పష్టం చేశారు. ఈ మహాపాదయాత్ర వలన గిరిజన నిర్వాసితుల్లో ఒక నమ్మకాన్ని, సిపిఎం శ్రేణుల్లో ఉత్సాహాన్ని, అటు ప్రభుత్వంలో, ఇటు రాజకీయపక్షాల్లో ఒక ఆలోచనను, కదిలికను తీసుకురావడంలో విజయవంతం అయిందని చెప్పక తప్పదు.

రాజు

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.